14 . 2. 2026
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
శనివారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 250 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం

- ప్రజా విజయం ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల విజయం
- అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు
- మంత్రి పొన్నం ప్రభాకర్



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

- అధికార కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- అత్యధిక స్థానాలతో ముందున్న కాంగ్రెస్

**హైదరాబాద్,ఫిబ్రవరి13( వెలుతురు):** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్..

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన ప్రియాంక గాంధీ

- ఈ అఖండ విజయం కాంగ్రెస్ కార్యకర్తలకు అంకితం: సీయం రేవంత్ రెడ్డి
- ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది.
- భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం..



**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 13:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంపై లోక్‌సభ సభ్యురాలు, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రియాంక గాంధీ గారితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

- 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం
- ప్రజల విశ్వాసానాకి ఈ ఫలితాలే నిదర్శనం
- గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి



## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

- రోడ్డుప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13( వెలుతురు):** ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

## అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా




- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

*తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు.*

**హైదరాబాద్,ఫిబ్రవరి 13 వెలుతురు:** నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా,

## ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్‌దే

- రెండేళ్ల పాలనపై ఇది స్పష్టమైన ప్రజాతీర్పు
- రికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు
- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పందన



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:** గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం. తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ఇందిరమ్మ

- ఒవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కలు చేశారు
- రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోంది
- పట్టలేని సంతోషం కలుగుతోంది
- ఈ విజయం మహాశక్తి అమ్మవారికి అంకితం
- ప్రజల వద్దకే పాలనను తీసుకెళతా
- తెలంగాణలో బీజేపీ తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేశాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు
- కాంగ్రెస్ తో సంసారం చేస్తూ బీఆర్ఎస్ కు కన్ను కొడుతున్న ఎంఐఎం చెంప చెళ్లు మన్పించారు
- మోదీపై నమ్మకంతో గెలిపించిన కరీంనగర్ ప్రజలకు శిరస్సు వంచి వందనం చేస్తున్నా
- అవినీతి, అక్రమాలకు తావులేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేసి చూపిస్తాం
- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్...
- బీజేపీ విజయంతో కరీంనగర్ అంతటా కాషాయ శ్రేణుల సంబురాలు
- బండి సంజయ్ ను భుజంపై ఎత్తుకుని ఊరేగించిన కాషాయ దళం

## భాజాపా చెబుతున్నా హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేస్తాం



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 13:** "ఈరోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పాలనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం.

- ప్రసన్న కుమార్ శర్మ జనరల్ సెక్రెటరీ, టీపీసీసీ



## మున్సిపల్ ఎన్నికల్లో 'ప్రజా పాలన' ప్రభుత్వానికి బ్రహ్మరథం



**నిజామాబాదు వెలుతురు ఫిబ్రవరి 13:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘన విజయం అందజేసి 'ప్రజా పాలన' ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పురపాలక ఎన్నికల్లో 90కు పైగా మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లు, 1300కు పైగా వార్డులు, 154కు పైగా డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలు తమ మద్దతును స్పష్టంగా వెల్లడించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పారదర్శక పాలన అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్‌కు ఓటు వేశారని ఆయన పేర్కొన్నారు. సామాన్యుల సంక్షేమం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



**హైదరాబాద్,ఫిబ్రవరి13 వెలుతురు:** మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్,

## జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

- అసెంబ్లీలో ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు
- 20 నెలల కూటమి పాలనలో అభివృద్ధికి పెద్దపీట
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు
- రాజధాని రైతుల త్యాగం మరువలేనిది
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి13 వెలుతురు:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోని ఐదేళ్లు జరిగింది మామూలు

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పాలనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పాలనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ విజయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమర్థ నాయకత్వం, అభివృద్ధి పట్ల కట్టుబాటు, అలాగే రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ గారి సమన్వయంతో కూడిన కృషి ప్రధాన కారణాలుగా నిలిచాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎనభై నుంచి తొంభైకు పైగా మున్సిపాలిటీలు మరియు అనేక మేయర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ప్రజల మద్దతును స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో జరగబోయే మేయర్ ఎన్నికలు, మండల ప్రజాపరిషత్ మరియు జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే విజయోత్సాహంతో అఖండ విజయాన్ని సాధిస్తుందని విశ్వాసంతో తెలియజేస్తున్నాను.

### ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్‌దే

ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్ మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, పంచాయితీ ఎన్నికలు ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ విజయం కొనసాగింది. గ్రామీణ ప్రాంతాలే కాదు, పట్టణ ప్రజలు కూడా ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారని మున్సిపల్ ఫలితాలు రుజువు చేశాయి. ఈ ఎన్నికలు రెండేళ్ల ప్రభుత్వ పనితీరుకు రిఫరెండమ్ అని నేను వ్యక్తిగతంగా ముందుగానే ప్రకటించాను ఫలితాలు కూడా అదేవిధంగా ఉన్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రతిపక్షాల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వ పక్షాన నిలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంపై అపార విశ్వాసం ఉంచి రికార్డు స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన తెలంగాణ ప్రజానీకానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలోనూ ఇదే ప్రజాతీర్పు పునరావృతమవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు.
పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు.
కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు.
పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు.
పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన ప్రియాంక గాంధీ

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంపై శ్రీమతి ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి గారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో సంతృప్తిగా ఉన్నందున ప్రజలు ఈ ఘన విజయం కట్టబెట్టారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:**
రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని, పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేదమధ్యతరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్న ముఖ్యమంత్రి , రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్తులో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రధాని కార్యాలయంసేవాతీర్థ్ ప్రారంభం

అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చి నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# భాజాప్తా చెబుతున్నా హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేస్తాం

ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. "కరీంనగర్ తీర్పు స్పూర్తితో భాజాప్త చెబుతున్నా.... హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం."అని చెప్పారు. "ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం. ఈ అద్భుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. ఈ సంతోషం పట్టలేనిది. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కలిసికట్టుగా పనిచేశాం. జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో మోదీగారి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాం. బండి సంజయ్ హిందుత్వమే మాట్లాడతారు. అభివృద్ధి మాట్లాడరు. కరీంనగర్ కు నయాపైసా కూడా తేలేదంటూ పిచ్చి కూతలు కూసిన వాళ్లకు చెంప పెట్టు తీర్పు ఇచ్చారు. కర్రు కాల్చి వాతపెట్టారు. కరీంనగర్ ప్రజలను ఆదుకునేది, అభివృద్ధి చేసేది మోదీ ప్రభుత్వమేనని నమ్మి ఆదరించారు. 5 ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో చేతల్లో చూపిస్తాం... కరీంనగర్ అభివృద్ధికి రూ.1500 కోట్లు మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నయాపైసా ఇయ్యలేదు. ప్రజలు బేరీజు వేసి ఆశీర్వదించారు. నేను ఒక సామాన్య కార్యకర్తను. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన. రెండుసార్లు కార్పొరేటర్ గా గెలిచిన. రెండుసార్లు ఎంపీగా గెలిచిన. బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించింది ఈరోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు. కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు. నరేంద్రమోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో... మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. ఇప్పుడు 30 సీట్లు గెలిచినం. కొన్ని కారణాలవల్ల మరో 3గురికి సీట్లు ఇవ్వలేకపోయినా కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారు. మరో 3 గురు ఇండిపెండెంట్లు వస్తున్నారు. అందరూ షాక్ తినేలా ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నరు. మాజీ మేయర్ సునీల్ రావు కు ఫోన్ చేసి బీజేపీకి మద్దతిస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు. వారందరి సహకారం తీసుకుంటాం. అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతాం. కరీంనగర్ ఎంఐఎం కాంగ్రెస్ తో సంసారం చేస్తోంది. బీఆర్ఎస్ కు కన్ను కొట్టింది. ప్రజలు గమనించారు. గతంలో 7 సీట్లున్న ఎంఐఎంను 3 సీట్లకే పరిమితం చేశారు. ఎంఐఎం పార్టీ కార్యాలయ డివిజన్ లో ఆ పార్టీని బద్దలు కొట్టినం. ఎంఐఎం కు ఆదరణ ఉన్న కాశ్మీర్ గడ్డ వంటి ప్రాంతాల్లోనూ బీజేపీ సత్తా చాటాం. గతంలో ఎంఐఎం అరాచకాలు చాలా చేసింది. బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసింది. వాళ్ల షాపులను, ఇండ్లను ధ్వంసం చేసినా భయపడలేదు. ధైర్యంగా వాళ్లు పోరాడారు. ఇయాళ వారి పోరాటాలు, త్యాగాలు ఫలించాయి. మొత్తం 66 డివిజన్లలో సర్వే చేసి 56 మందికి కట్టర్ బీజేపీ కార్యకర్తలకే సీట్లు ఇచ్చినం. ఇయాళ 33 మంది గెలిచారు. 100 ఓట్లలోపు తేడాతో మరో 10 మంది బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారు. భాజాప్త చెబుతున్నాం... బరాబర్ గెలిచినం. ఇదంతా ప్రజల ఆశీర్వాదం. ప్రజలకు మోదీపట్ల ఉన్న ప్రేమ, విశ్వాసమే కారణం. కరీంనగర్ స్పూర్తితో జీహెచ్ఎంసీపైనా కాషాయ జెండాను ఎగిరేస్తాం. హైదరాబాద్ ను మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ఒవైసీ కళ్లల్లో ఆనందం మజ్లిస్ కు రాసిచ్చారు. కాంగ్రెస్ కు అదే మరణ శాసనం కాబోతోంది. సవాల్ చేసి చెబుతున్నాం... బాజాప్తా చెబుతున్నం... హైదరాబాద్ లోని మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. కాషాయ కార్యకర్తలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం. కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్. బీజేపీ అభ్యర్థులను ఆదరించిన కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్... నేను మహాశక్తి అమ్మవారిని నమ్ముకున్న. సేవ చేసే అవకాశం కల్పించాలని మొక్కుకున్నా. ఆ తల్లి ఆశీర్వాదం ఈ గెలుపుకు ప్రధాన కారణం. అమ్మవారి దయతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తాం. కరీంనగర్ కార్పొరేషన్ ను ప్రక్షాళన చేస్తాం. ప్రజల వద్దకే పాలనను తీసుకెళతాం. పార్టీని నమ్ముకుని, చెప్పిన మాట విని నామినేషన్లను ఉపసంహరించుకుని పనిచేసిన బీజేపీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలిస్తాం.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

కొత్తగూడెంకార్పొరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది.
కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం.
ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది.
బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు.
నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## మున్సిపల్ ఎన్నికల్లో 'ప్రజా పాలన' ప్రభుత్వానికి బ్రహ్మరథం

వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ లక్ష్య సాధనకు ప్రజలు మరోసారి ఆశీర్వాదం అందించారని తెలిపారు. వరుస విజయాలతో పార్టీపై రాష్ట్ర అభివృద్ధి బాధ్యత మరింత పెరిగిందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రజలు వాటిని నమ్మకుండా అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేశారని అన్నారు. నగరాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అంశాల్లో స్పష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ విజయాన్ని సాధించేందుకు కృషి చేసిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు, నాయకులు అందరికీ టీపీసీసీ అధ్యక్షుడు అభినందనలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పారదర్శకంగా, ప్రజాకేంద్రిత పాలన అందిస్తూ తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలపడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం

**స్క్రోలింగ్ పాయింట్స్**

తెలంగాణ ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు. అభినందనలు
ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధికి పట్టం కట్టడం శుభ పరిణామం
సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సమిష్టి కృషి తో దాదాపు 75 శాతం పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం
ప్రతిపక్షాల కుయుక్తులను ప్రజలు తిప్పికొట్టారు
బిఆర్ఎస్, బీజేపీ కలిసిన 25 శాతం దాటలేదు
నిజామాబాద్ కార్పొరేషన్ లో మతం పేరిట రెచ్చగొట్టిన కాంగ్రెస్ కి మంచి ఫలితాలు
భవిష్యత్ లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆకాంక్ష
వచ్చే ఎన్నికల్లోనూ 100 సీట్లు గెలిచి సత్తా చూపిస్తాం
జీహెచ్ఎంసీ ఎన్నికల్లోను 75 శాతం పైగా సీట్లను గెలుచుకుంటాం
స్పష్టమైన మెజార్టీ ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మరొక్కసారి అభినందనలు
పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సొంతవార్డు 47 వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి బంగారం మనోహర్ ఘన విజయం
ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను నమ్మకండి

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా


**హైదరాబాద్,ఫిబ్రవరి13( వెలుతురు):**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలవబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమిష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కనీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం చంద్రబాబు సాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019-2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన. కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ఎ÷-లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నాడు మమ్మల్ని అడ్డుకున్న వాళ్లు.. నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తుంటారని.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్రేట్‌తో తమను గెలిపించారని తెలిపారు. పెన్షన్ల కోసం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో 1,000 ఏసీ బస్సులను తీసుకొస్తున్నామన్నారు. 20 నెలల్లో ఇంత చేయగలిగామా.! అని ఆశ్చర్యపోయేలా అందరూ సహకరించారని తెలిపారు. విభజన జరిగడం వల్ల రాష్ట్రానికి కొంత మేర నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. నాడు ఏ వైపూ తాను సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నానని వివరించారు. 2014-2019 మధ్య ఏడాదిలోనే అసెంబ్లీ కట్టామని.. ఇక్కడ అసెంబ్లీ రావడానికి కారణం 29వేల మంది రైతులు 33 వేల ఎకారాల భూమిని ఇచ్చారని తెలిపారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయామన్నారు. అయితే అదే టెంపో కంటిన్యూ అయి ఉంటే రికవర్ అయ్యేవాళ్లమని చెప్పుకొచ్చారు. నాడు ముగ్గురు కలిసి పోటీ చేశామని.. కేంద్రం కూడా భాధ్యత తీసుకోవాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వైసీపీ హయాంలోని విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు ఇచ్చాం. సంక్షేమంలో ఎవ్వరూ ఊహించని విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద డీబీటీ ప్రోగ్రాం చేస్తున్నాం. రూ.2700 కోట్లు నెలకు ఈ పథకం కింద ఇస్తున్నాం. బకాయిలు కూడా ఇచ్చాం. పిల్లలందరికి తల్లికి వందనం పథకం కింద రూ.10,700 కోట్లు ఇచ్చాం. స్త్రీశక్తి ద్వారా సుమారు 443 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ విషయంలో ఆర్టీసీని అభినందిస్తున్నా. ఈ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు.. ప్రభుత్వానికీ మంచి పేరు తెచ్చింది. త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులు తెస్తాం. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల నగదును రైతుల అకౌంట్లలో వేస్తాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇకపోతే ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు. ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లాలంటే ఆరు గంటలా?ఆ సమయంలో ప్రజలు నరకం అనుభవించాలా?జాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించు కోవడం లేదు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం సున్నితమైన సమస్య. దీనిపై ఎక్కువ మాట్లాడకూడదనుకున్నా. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వేంకటేశ్వర స్వామి విషయంలో తెలిసి కానీ.. తెలియక కానీ తప్పు చేయను. నిద్ర రానప్పుడు ఆయన్ను తలచుకుంటే వచ్చేస్తుంది. రాష్ట్రంలోని అన్ని ఆలయాలను ప్రక్షాళన చేశాం. తిరుమల లడ్డూ కల్తీకి.. హెరిటేజ్‌కు ఏం సంబంధం?ప్రభుత్వం నుంచి ఆ సంస్థ ఒక్క పైసా కూడా అడగలేదు. పత్రిక ఉంది కదా అని పెద్ద హెడ్‌లైన్లు పెడుతున్నారు. వాళ్ల ఉద్దేశం బ్రాండ్ దెబ్బతీయడమే. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్‌కు నష్టం వస్తుందనేది వాళ్ల భావన అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా కమలాక్షి రాజన్న

# మహిళా కాంగ్రెస్‌కు మరింత బలం




**డా. రేఖ బోయలపల్లి , ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:** ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కమలాక్షి రాజన్న గారికి తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి అభినందనలు తెలిపారు. ా×జజ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ా×వీజ అధ్యక్షురాలు ఆల్కా లాంబా చేతుల మీదుగా లభించిన ఈ బాధ్యత ఆమెకు పార్టీపై ఉన్న అంకితభావానికి జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపని రేఖ పేర్కొన్నారు. "కమలాక్షి రాజన్న గారి మార్గదర్శకత్వం నా రాజకీయ జీవితంలో కీలక మలుపు," అని రేఖ అన్నారు. క్లిష్ట పరిస్థితులు, అపార్థాలు, ఒత్తిళ్లు ఎదురైన సమయంలో ఆమె ఒక పెద్ద అక్కలా అండగా నిలిచి ముందుకు నడిపించారని తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ లో గౌరవాన్ని కాపాడుకుంటూ ఎలా ఎదగాలో, సవాళ్లను సమతుల్యంగా ఎలా ఎదుర్కోవాలో, విమర్శలను సహనంతో ఎలా స్వీకరించాలో, సిద్ధాంతాలకు కట్టుబడి ఎలా నిలవాలో ఆమె నేర్పారు," అని రేఖ వివరించారు. కాగా, కర్ణాటక కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా కమలాక్షి రాజన్న గారు అందించిన సేవలు కూడా స్ఫూర్తిదాయకమని ఆమె పేర్కొన్నారు. ఆమె శాంత స్వభావం, క్రమశిక్షణ, సంస్థాగత దృష్టి మహిళా కాంగ్రెస్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళా కాంగ్రెస్ ఆమె నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరింత బలంగా ఎదుగుతుందని పేర్కొంటూ కమలాక్షి రాజన్న గారికి మరిన్ని విజయాలు సాధించాలని రేఖ ఆకాంక్షించారు.

# రెరా వ్యవస్థ పనితీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి




**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 13:** దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను తీసుకురావడానికి ఏర్పాటు చేసిన రెరా అథారిటీల తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన ఈ సంస్థలు, క్షేత్రస్థాయిలో మాత్రం బిల్డర్ల ప్రయోజనాలకే కొమ్ముకాస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సామాన్య ప్రజలు తమ జీవితకాల పొదుపును ఇళ్ల కోసం ఖర్చు పెడుతుంటే, వారికి రావాల్సిన న్యాయమైన హక్కులను అందించడంలో రెరా విఫలమవుతోందని కోర్టు పేర్కొంది. ప్రస్తుత వ్యవస్థలో రెరా కేవలం ఒక పోస్ట్ ఆఫీస్ లాగా మారిపోయిందని, బిల్డర్లు నిబంధనలను ఉల్లంఘిస్తున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్రాజెక్టుల జాప్యం, నిధుల మళ్లింపు వంటి అంశాల్లో బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరించడం వల్ల కొనుగోలుదారులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని గుర్తుచేసింది. డిఫాల్ట్ అయిన బిల్డర్ల పట్ల మెతక వైఖరి ప్రదర్శించడం వల్ల రియల్ ఎస్టేట్ చట్టం యొక్క అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ మరియు ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఉన్న లోపాలను సరిదిద్దాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. అథారిటీలు జారీ చేసే ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అవి అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత కూడా రెరా పైనే ఉందని స్పష్టం చేసింది. రికవరీ వారెంట్లు జారీ చేసినా, బిల్డర్ల నుండి డబ్బు వసూలు చేయడంలో అధికారులు చూపుతున్న జాప్యాన్ని కోర్టు తప్పుపట్టింది. రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయత పెరగాలంటే రెరా సంస్థలు మరింత బాధ్యతాయుతంగా, పక్షపాతం లేకుండా పనిచేయాలని సుప్రీంకోర్టు సూచించింది. వినియోగదారుల హక్కులకు భంగం కలిగించే ఏ చర్యలనైనా ఉపేక్షించబోమని, అన్ని రాష్ట్రాల రెరా అథారిటీలు తమ పనితీరును సమీక్షించుకోవాలని ఆదేశించింది.

# రేవంత్ రెడ్డి.. మరో వైఎస్ అయినట్లేనా..



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:** తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదురులేని నాయకుడిగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు వైఎస్ ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పై ఎలాంటి పట్టు సాధించారో ఇప్పుడు రేవంత్ కూడా అలాంటి పట్టు సాధిస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో ఆయన చేసి నేనే రాజు.. నేనే మంత్రి అన్న వ్యాఖ్య కేవలం ఒక మాట మాత్రమే కాదు, తెలంగాణ కాంగ్రెస్‌పై ఆయన సాధించిన తిరుగులేని పట్టుకు అద్దం పడుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన గుప్పిట్లోకి ఎలా తెచ్చుకున్నారో, నేడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తున్నారు.

## హైకమాండ్ నమ్మకం సొంత ముద్ర

కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా ఒక ముఖ్యమంత్రికి హైకమాండ్ వద్ద పలుకుబడి సాధించడం అంత సులభం కాదు. కానీ రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే గాంధీ కుటుంబం వద్ద అత్యంత విశ్వసనీయతను సంపాదించుకున్నారు. గతంలో వైఎస్ఆర్ ఎలాగైతే తన వ్యక్తిగత చరిష్మాతో ఢిల్లీని ఒప్పించి, రాష్ట్రంలో తన మాటకు ఎదురులేకుండా చేసుకున్నారో, నేడు రేవంత్ కూడా అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. అధిష్ఠానం ఆయనను కేవలం ఒక సీఎంగానే కాకుండా, పార్టీని నిలబెట్టే బలమైన శక్తిగా చూస్తోంది. అందుకే కేబినెట్ విస్తరణ వంటి కీలక అంశాల్లో కూడా రేవంత్ మాటే తుది నిర్ణయంగా మారుతోంది.

## అంతర్గత అసమ్మతిని అణచివేసిన రేవంత్

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన కొత్తలో సీనియర్ నేతల నుంచి కొంత వ్యతిరేకత ఎదురైంది. అయితే, తన వ్యూహాలతో వారిని తన దారిలోకి తెచ్చుకోవడంలో ఆయన విజయం సాధించారు. రాజగోపాల్ రెడ్డి వంటి నేతలు రేవంత్ నాయకత్వంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ఆయనను ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆయన అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వంటి సీనియర్లు కూడా రేవంత్‌ను సమర్థించడం మొదలుపెట్టారు. ఇప్పుడు పార్టీలో రేవంత్ నిర్ణయాలకు ఎదురుచెప్పే సాహసం ఎవరూ చేయడం లేదు. విమర్శించిన వారే ఇప్పుడు ఆయన నాయకత్వాన్ని బలపరుస్తుండటం రేవంత్ సాధించిన అతిపెద్ద రాజకీయ విజయం.

## వైఎస్ఆర్ శైలిలో పట్టు

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ఎలాగైతే పార్టీని తన కంట్రోల్‌లోకి తెచ్చుకున్నారో, రేవంత్ రెడ్డి కూడా పీసీసీ ప్రెసిడెంట్ స్థాయి నుంచి నేరుగా ప్రజలతో మమేకమై అధికారాన్ని చేపట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనాపరమైన నిర్ణయాల్లో తనదే అంతిమ నిర్ణయం అని చాటిచెప్పడం ద్వారా పార్టీ శ్రేణులకు స్పష్టమైన సందేశాన్ని పంపారు. విపక్షాల విమర్శలను తనదైన శైలిలో తిప్పికొడుతూ, పాలనపై పట్టు బిగించడం రేవంత్ ప్రత్యేకత. ఇది ఒకప్పుడు వైఎస్ఆర్ హయాంలో కనిపించిన రాజకీయ స్థిరత్వాన్ని గుర్తుచేస్తోంది. రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్‌లో ఒక కొత్త సంస్కృతిని తీసుకువచ్చారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, పార్టీ మొత్తాన్ని తన నాయకత్వం కింద ఏకం చేయడంలో ఆయన సఫలీకృతమయ్యారని అనుకోవచ్చు.

# లోక్ సభ మార్చి 9 వరకు వాయిదా



**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 13:** లోక్సభ మార్చి 9వ తేదీ వరకు వాయిదా పడింది. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, కార్మిక చట్టాలపై విపక్షాల నిరసనలతో సభ దద్దరిల్లింది. అలాగే, జెఫ్రీ ఎప్స్టీన్తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సంబంధాలపై వివరణ కోరుతూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. మరోవైపు, రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నోటీసు ఇవ్వడం గందరగోళానికి దారితీసింది. దీంతో సభను స్పీకర్ వాయిదా వేశారు.

# కల్వకుంట్ల కవిత వర్గం హవా

### ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసి వడ్డేపల్లి మున్సిపాలిటీ కైవసం

- వడ్డేపల్లి మున్సిపాలిటీలో 10 వార్డులకు గాను ఎనిమిదింటిని గెలుచుకున్న ఏఐఎఫ్‌బీ
- ఏఐఎఫ్‌బీ నుండి పోటీ చేసి విజయం సాధించిన తెలంగాణ జాగృతి నాయకులు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఒక్కో స్థానం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి నాయకులు ఒక మున్సిపాలిటీని దక్కించుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి నాయకులు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) తరఫున ఎన్నికల బరిలో దిగి విజయం సాధించారు. తెలంగాణ జాగృతి నాయకులు ఏఐఎఫ్‌బీ పార్టీ తరఫున మొత్తం 10 వార్డుల్లో పోటీ చేసి 8 స్థానాల్లో విజయం సాధించారు. దీంతో వడ్డేపల్లి మున్సిపాలిటీ ఏఐఎఫ్‌బీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చెరో వార్డును దక్కించుకున్నాయి.

# సిఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా



**వికారాబాద్,ఫిబ్రవరి13( వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొడంగల్, మద్దూర్, కోస్గి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. కొడంగల్‌లో 10 వార్డులు, మద్దూర్‌లో 9 వార్డులు, కోస్గిలో 8 వార్డులను కాంగ్రెస్ దక్కించుకుంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలో వార్డులు –12 ఉండగా కాంగ్రెస్ – 10 బీఆర్ఎస్ – 1 ఎంఐఎం – 1గెల్చుకుంది. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో వార్డులు – 16 ఉండగా కాంగ్రెస్ – 9,బీఆర్ఎస్ – 6,ఇండిపెండెంట్ – 1,స్థానం గెలుచుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలో వార్డులు –16 ఉండగా కాంగ్రెస్ – 8 గెల్చుకుంది.



# సంపాదకీయం.. రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు.






ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడంమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్దిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్వలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

## కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

**- పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా**




**ఇస్లామాబాద్,ఫిబ్రవరి13( వెలుతురు):**
భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

## హైకోర్టులో పేర్ని నాని క్వాష్ పిటిషన్

**అమరావతి,ఫిబ్రవరి13( వెలుతురు):**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అవమానకరంగా దూషించారనే ఆరోపణలతో తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, పిటిషనర్‌పై నమోదైన కేసులన్నీ ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. ఈ సందర్భంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగించాలంటూ పేర్కొంది.

## "పేదల కోసం పుట్టిన కమ్యూనిస్టు పార్టీ ప్రజల నుంచి ఎందుకు దూరమైంది?"



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**భారత రాజకీయ చరిత్రలో వామపక్ష ఉద్యమం ఒకప్పుడు ప్రజల ఆశలకు ప్రతీకగా నిలిచింది. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ వ్యవస్థకు సవాలు చేస్తూ, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం గళమెత్తిన కమ్యూనిస్టు పార్టీలు ఒక కాలంలో కోట్లాది ప్రజలకు ధైర్యం ఇచ్చాయి. కానీ నేడు అదే వామపక్షం ప్రజల రాజకీయ చర్చల్లో అంచున పడిపోయింది. ఒకప్పుడు రాష్ట్రాలను పాలించిన, కేంద్ర రాజకీయాలను ప్రభావితం చేసిన వామపక్షం నేడు ఎన్నికల ఫలితాల్లో అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఎన్నికల ఓటమి కాదు, ఇది ఒక ఉద్యమ పతనం, ఒక భావజాల సంక్షోభం, ప్రజలతో సంబంధం కోల్పోయిన రాజకీయ వైఫల్యం.**
**వామపక్ష పతనం ఒక్కరోజులో జరిగిన సంఘటన కాదు,ఇది దశాబ్దాలుగా క్రమంగా పెరిగిన అంతర్గత, బాహ్య కారణాల సమిష్టి ఫలితం. వామపక్ష ఉద్యమాలు ఒకప్పుడు కార్మికులు, రైతులు, పేద ప్రజల సమస్యలకు ప్రత్యామ్నాయ రాజకీయ దిశను చూపించాయి. అయితే కాలక్రమంలో సమాజం వేగంగా మారుతున్నప్పటికీ, వామపక్షాలు తమ సిద్ధాంతాలు, విధానాలు, రాజకీయ భాషను ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా నవీకరించడంలో వెనుకబడ్డాయి. అంతర్గత విభేదాలు, గుంపుల రాజకీయాలు, విభజనలు వామపక్ష ఉద్యమాన్ని బలహీనపరిచాయి. ఒకే లక్ష్యంతో పనిచేయాల్సిన పార్టీలు పరస్పరం విమర్శలతో, సిద్ధాంతపరమైన విభేదాలతో చీలిపోయాయి.**

ప్రజల ఆశయాలు మారాయి. కొత్త మధ్యతరగతి, విద్యావంతులైన యువత, ప్రైవేట్ రంగ ఉద్యోగులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో పనిచేసే వర్గాలు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయాలను ఆశించారు. అయితే వామపక్షాలు ప్రధానంగా పాత తరగతి విశ్లేషణలకే పరిమితమై, ఈ కొత్త సామాజిక వర్గాలను ఆకర్షించడంలో విఫలమయ్యాయి. గ్రామీణ-పట్టణ రాజకీయ మార్పులను, గ్లోబలైజేషన్ ప్రభావాలను, సాంకేతిక విప్లవాన్ని సమగ్రంగా అర్థం చేసుకుని వ్యూహాత్మకంగా స్పందించలేకపోయాయి.
రాజకీయ వ్యూహాలలో కూడా లోపాలు కనిపించాయి. ఎన్నికల రాజకీయాల్లో ప్రజలతో ప్రత్యక్ష సంబంధం, ప్రజాప్రతినిధుల పనితీరు, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలలో వామపక్షాలు ఇతర పార్టీలతో పోటీ పడలేకపోయాయి. నాయకత్వ సంక్షోభం మరో ప్రధాన కారణం. కొత్త తరం నాయకులను తయారు చేయడంలో, ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందించడంలో తగినంత కృషి జరగలేదు.
మొత్తంగా చూస్తే, వామపక్ష పతనం ఒక సిద్ధాంత పరాజయం మాత్రమే కాదు, అది వ్యూహాత్మక, సంస్థాగత, సామాజిక పరమైన వైఫల్యాల సమిష్టి ప్రతిబింబం. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పు చెందలేని రాజకీయ శక్తులు చరిత్రలో వెనుకబడిపోతాయనే సత్యానికి వామపక్ష పతనం ఒక స్పష్టమైన ఉదాహరణ. ఇక
భారత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కమ్యూనిస్టు ఉద్యమం ఒక విప్లవాత్మక రాజకీయ శక్తిగా ఎదిగింది. కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాల ద్వారా కమ్యూనిస్టులు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటం, పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపురలో వామపక్ష ప్రభుత్వాలు ఇవన్నీ భారత రాజకీయ చరిత్రలో వామపక్ష ప్రభావానికి సాక్ష్యాలు. భూసంస్కరణలు, కార్మిక చట్టాలు, విద్యా-ఆరోగ్య రంగంలో ప్రజా విధానాలు, వామపక్షం సాధించిన విజయాలు అనేకం. కానీ ఈ విజయాలు వామపక్షాన్ని శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలబెట్టలేకపోయాయి. కాలం మారింది, సమాజం మారింది, ఆర్థిక వ్యవస్థ మారింది. కానీ వామపక్ష రాజకీయాలు మారలేకపోయాయి. పాత నినాదాలు, పాత వ్యూహాలు, పాత నాయకత్వం ఇవన్నీ కొత్త తరానికి ఆకర్షణీయంగా అనిపించలేదు. వామపక్షం తన విజయాల మీదే నిద్రపోయింది.
1990ల తర్వాత భారతదేశంలో ఆర్థిక లిబరలైజేషన్ ప్రారంభమైంది. గ్లోబలైజేషన్, ప్రైవేటీకరణ, డిజిటలైజేషన్ ఇవన్నీ సమాజాన్ని వేగంగా మార్చాయి. కొత్త మధ్యతరగతి, కొత్త యువత, కొత్త ఆశయాలు, ఇవన్నీ రాజకీయాలను కూడా మార్చాయి. కానీ వామపక్షం ఈ మార్పులను అర్థం చేసుకోవడంలో వెనుకబడింది. కార్పొరేట్ వ్యతిరేక నినాదాలతో మాత్రమే ప్రజలను ఆకర్షించలేకపోయింది. యువతకు ఉద్యోగాలు, స్టార్టప్‌లు, టెక్నాలజీ, గ్లోబల్ అవకాశాలు ముఖ్యమయ్యాయి. వామపక్షం ఈ ఆశయాలకు సమాధానం ఇవ్వలేకపోయింది.
వామపక్ష పతనానికి ప్రధాన కారణం అంతర్గత విభజనలు. జూ×, జూ×(వీ), జూ×(మీ), అనేక గ్రూపులు ఒకే సిద్ధాంతం నుంచి పుట్టిన పార్టీలే పరస్పరం శత్రుత్వంగా మారాయి. ఒకే కార్మిక సంఘంలో మూడు నాలుగు యూనియన్లు. ఒకే రైతు ఉద్యమంలో అనేక నాయకులు. ఈ విభజనలు ప్రజలను గందరగోళానికి గురిచేశాయి. ప్రజలు అడిగిన ప్రశ్న ఒక్కటే, పేదల కోసం పోరాడే పార్టీలు ఎందుకు ఒకటిగా ఉండలేవు?
నాయకత్వ సంక్షోభం వామపక్షాన్ని మరింత బలహీనపరిచింది. పాత నాయకులు పదవుల్లోనే ఉండిపోయారు. యువ నాయకత్వం ఎదగలేదు. అంతర్గత ప్రజాస్వామ్యం బలహీనపడింది. కొత్త ఆలోచనలు, కొత్త వ్యూహాలు అణచివేయబడ్డాయి. వామపక్షం ఒక మూసపద్ధతి రాజకీయ సంస్కృతిలో చిక్కుకుపోయింది. ప్రజల సమస్యలకు స్పందించే ప్రజా పార్టీగా కాకుండా, సిద్ధాంత పాఠశాలగా మారిపోయింది.
ఎన్నికల రాజకీయాల్లో వామపక్షం తన వ్యూహాలను సరిగా రూపొందించలేకపోయింది. ప్రాంతీయ పార్టీలతో, జాతీయ పార్టీలతో సంబంధాలు స్పష్టంగా లేవు. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్‌తో, మరికొన్ని సందర్భాల్లో కుడి, ఎడమ, పక్ష పార్టీలతో కూటములు, ఈ అస్పష్టత ప్రజలలో అయోమయాన్ని సృష్టించింది. వామపక్షం ఒక స్పష్టమైన ప్రత్యామ్నాయ రాజకీయ దృష్టిని ఇవ్వలేకపోయింది.
పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళలో వామపక్ష ప్రభుత్వాలు దీర్ఘకాలం అధికారంలో ఉన్నాయి. కానీ అధికారంలో ఉండటం వామపక్షానికి కూడా ప్రభుత్వ కొన్ని వ్యాధులను తెచ్చింది. బ్యూరోక్రసీతో కలిసిపోయడం, ప్రజా ఉద్యమాల నుంచి దూరం కావడం, స్థానిక నాయకత్వాల్లో అవినీతి ఆరోపణలు, ఇవన్నీ వామపక్ష విశ్వసనీయతను దెబ్బతీశాయి. సింగూర్, నందిగ్రామ్ వంటి సంఘటనలు వామపక్షాన్ని ప్రజల దృష్టిలో కార్పొరేట్ అనుకూలంగా చూపించాయి.
వామపక్షం సామాజిక న్యాయం విషయంలో కూడా కొత్త వర్గాలను ఆకర్షించడంలో విఫలమైంది. కుల, జెండర్, పర్యావరణ, ప్రాంతీయ అసమానతలు, ఇవన్నీ ఆధునిక రాజకీయాలలో కీలక అంశాలు. వామపక్షం తరగతి పోరాటాన్ని ప్రధానంగా చూసింది. కానీ కుల వివక్ష, లింగ అసమానత, ఆదివాసీ హక్కులు, మైనారిటీ హక్కులు వంటి అంశాలపై స్పష్టమైన ప్రజా రాజకీయ కార్యక్రమం రూపొందించలేకపోయింది. ఫలితంగా దళిత, బహుజన, మహిళా ఉద్యమాలు వామపక్షం నుంచి దూరమైనారు.
కొన్ని ఉద్యమాలు ప్రజలకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమాలు,అనుకూలంగా లేకుండా ఉండే ఉద్యమం వామపక్షానికి మరో సంక్షోభాన్ని తెచ్చింది. సాయుధ పోరాటం పేరుతో జరిగిన ఉద్యమం, ప్రభుత్వ దమన చర్యలు, పౌరుల మరణాలు ఇవన్నీ వామపక్షం మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపాయి. మీడియా రాజకీయాలు కూడా వామపక్ష పతనంలో కీలక పాత్ర పోషించాయి. కార్పొరేట్ మీడియా వామపక్షాన్ని పాతకాలపు, అభివృద్ధి వ్యతిరేక, జాతీయత వ్యతిరేక శక్తిగా చిత్రించింది. వామపక్షం తన కథను ప్రజలకు చెప్పడంలో విఫలమైంది. సోషల్ మీడియా యుగంలో వామపక్షం కమ్యూనికేషన్ వ్యూహాలు బలహీనంగా ఉన్నాయి. యువతను ఆకర్షించే కథనం, విజన్, భావోద్వేగం వామపక్షంలో కనిపించలేదు.
భారత రాజకీయాల్లో కుడిపక్ష రాజకీయాలు బలపడిన సమయంలో వామపక్షం ఒక బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడలేకపోయింది. జాతీయత, మత రాజకీయాలు, గుర్తింపు రాజకీయాలు ప్రజలను ఆకర్షించినప్పుడు వామపక్షం తన తరగతి రాజకీయాలను ఆధునికంగా మలచుకోలేకపోయింది. ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో తన రాజకీయాన్ని వివరించలేకపోయింది. నినాదాలు ప్రజలకు దూరంగా మారాయి.
వామపక్ష పతనం కేవలం పార్టీల సమస్య కాదు, ఇది ప్రజాస్వామ్యానికి ఒక హెచ్చరిక. బలమైన వామపక్షం లేకుండా ప్రజాస్వామ్యం అసమతుల్యంగా మారుతుంది. కార్పొరేట్ శక్తులు, ధనిక వర్గాలు రాజకీయాలను నియంత్రించే ప్రమాదం పెరుగుతుంది. కార్మికులు, రైతులు, పేదలు రాజకీయంగా బలహీనపడతారు. వామపక్ష పతనం అంటే ప్రజల రాజకీయ శక్తి పతనం.
అయితే వామపక్షానికి భవిష్యత్తు లేదని చెప్పలేం. భారతదేశంలో అసమానతలు పెరుగుతున్నాయి. నిరుద్యోగం, రైతు సంక్షోభం, ఆరోగ్య, విద్యా వ్యయం, పర్యావరణ సంక్షోభం, ఇవన్నీ ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు కార్పొరేట్ రాజకీయాలు సమాధానం ఇవ్వలేవు. వామపక్షం ఆధునికంగా మారితే, ప్రజల భాషలో మాట్లాడితే, కొత్త సామాజిక వర్గాలను కలుపుకుంటే తిరిగి పుంజుకోవచ్చు.
వామపక్షం మొదట తన అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. మహిళలు, దళితులు, బీసీ, ఎంబీసీ, ఆదివాసీలు, మైనారిటీలకు నాయకత్వంలో స్థానం ఇవ్వాలి. కేవలం సిద్ధాంతం కాదు, ప్రజల జీవితాలతో అనుసంధానమైన రాజకీయ కార్యక్రమం రూపొందించాలి. టెక్నాలజీ, స్టార్టప్‌లు, పర్యావరణం, లింగ సమానత్వం వంటి అంశాలను తన అజెండాలో చేర్చాలి.
వామపక్షం తన కమ్యూనికేషన్ శైలిని మార్చాలి. ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో మాట్లాడాలి. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లను సమర్థవంతంగా ఉపయోగించాలి. యువతకు ఆశ చూపే విజన్ ఇవ్వాలి. పాత నినాదాలకే పరిమితం కాకుండా కొత్త కథనం సృష్టించాలి.
వామపక్షం ఐక్యత అత్యవసరం. విభజనల రాజకీయాలను వదిలి, కనీస సామాన్య ప్రోగ్రామ్‌పై ఐక్యంగా పోరాడాలి. కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలను ఒకే వేదికపైకి తీసుకురావాలి. ప్రజా ఉద్యమాలను కేంద్రంగా పెట్టాలి. ఎన్నికలు మాత్రమే కాదు, ప్రజా పోరాటాలు కూడా వామపక్షానికి ప్రాణం. కొంతమంది కమ్యూనిస్టు పార్టీలో ఉన్న అంతర్గత సమస్యల స్వార్థ ప్రయోజనాలు నా కులమే ఉండాలి స్వార్థంతో అంతర్గత అనడం వల్ల పార్టీలను విభజించి అనేక పార్టీలుగా మార్చడంలో
అది స్వయంకృత తప్పిదాల ఫలితం. ఈ తప్పిదాలను సరిదిద్దితే వామపక్షం తిరిగి ఎదగగలదు. ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం కావాలంటే వామపక్షం తనను తాను పునర్నిర్మించుకోవాలి.
భారత రాజకీయాల్లో వామపక్షం ఒకప్పుడు ప్రజల ఆశ. నేడు అది ప్రజల జ్ఞాపకం. రేపు అది ప్రజల భవిష్యత్తు కావాలంటే మార్పు తప్పనిసరి. ప్రజల కోసం పుట్టిన ఉద్యమం ప్రజలతో దూరం అయితే చరిత్ర క్షమించదు. వామపక్షానికి ఇది చివరి హెచ్చరిక కాదు, ఇది చివరి అవకాశం అనేది గుర్తించాల్సిన అవసరం వామపక్షాలకు సంఘటితంగా ముందుకు పోతే ఈ భారత దేశ ప్రజలను పేద వర్గాలు లేకుండా సమ న్యాయంతో నడుపుతారని ఆశిద్దాం.

## తెలంగాణ సాహిత్యానికి విశిష్ట సేవలు చేసిన కవి నందిని సిధారెడ్డి రెడ్డి, ఆచార్య వి. బాలకృష్ణారెడ్డి

**- తెలంగాణ భావోద్వేగం**

**- సిద్ధారెడ్డి కవిత్వం -దేశపతి శ్రీనివాస్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:**

నందిని సిధారెడ్డి సాహిత్య సమాలోచన అంతర్జాతీయ సదస్సు ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య వి. బాలకృష్టారెడ్డి ప్రపంచం ఈరోజు ఇండియా వైపు చూస్తుంది 2047 నాటికి స్వతంత్ర భారతదేశ శతాబ్ది ఉత్సవాల్లో వికసిద్భారత్ కావాలి. కాబట్టి విద్యార్థులు చదువుకోవడంలో తోటి విద్యార్థులతో పోటీ కాక ప్రపంచం విద్యార్థులతో పోటీ పడాలని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఆశల్ని నిలబెట్టాలని అకాడమిక్ సోషల్ రెస్పాన్స్ తో పనిచేయాలన్నారు. విశిష్ట అతిథి తెలంగాణ శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులను చూస్తే బతుకమ్మలతో నిండిన చెరువుగా కనిపిస్తుందని నాగేటి చాల్లల్ల నా తెలంగాణ పాట పాడి వినిపించారు. తెలంగాణ సంస్కృతికి తొవ్వ నిర్మించిన కవి సిధారెడ్డి అని అన్నారు. తెలంగాణ జీవితపు లోతులు మరియు తెలంగాణ భాషా సంస్కృతి ప్రజల భావోద్వేగాలను తెలియాలంటే మరియు తెలంగాణ జీవితం అర్థం కావాలంటే సిద్ధారెడ్డి కవిత్వం చదవాలన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్



పి. స్నేహితల గారు మాట్లాడుతూ ఇంత గొప్పగా అద్భుతంగా నిర్వహించినందుకు దానికి సహకరించినటువంటి బోధనా, బోధనేతర సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా నిర్వహించినందుకు సిధారెడ్డి మాట్లాడుతూ నా కవిత్వం నా ఆత్మనున్యత భావాన్ని పోగొట్టుకోవడానికి రాయడం మొదలుపెట్టి తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి నా వంతుగా కృషి చేయడానికి కవిత్వం రాశానని, కవిత్వం రాస్తూనే ఉంటానని పేర్కొన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడే సాబ్ మాట్లాడుతూ సిధారెడ్డి కవిత్వంలో తెలంగాణ ఆత్మను పట్టుకున్నారని వారి సాహిత్య సదస్సు నిర్వహించడంలో భాగ్యస్వామ్య అయినందుకు ఆనందంగా ఉందన్నారు. ముగింపు సమావేశంలో సదస్సు నివేదికను శ్రీభాష్యం అనురాధ సమర్పించారు . కార్య కార్యక్రమాన్ని సాంకేతికంగా ముందుండి నడిపించిన తెలుగు భాషా చైతన్య సమితి ప్రధాన సంపాదకులు డా.వి. విజయప్రకాష్ గారిని ప్రత్యేక సన్మానించినారు. కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎడ్ల కల్లేష్ కార్యదర్శి యల్.జగన్ గౌరవ అతిథులుగా నాలేశ్వరం శంకర్ , గంటా మనోహర్ రెడ్డి, కందుకూరు శ్రీరాములు బాణాల భుజంగ రెడ్డి, ప్రొఫెసర్ శ్రీదేవి, డా. పెబ్బేటి మల్లికార్జున్ మొదలగున వారు పాల్గొని మాట్లాడారు. రెండవ రోజురోజు ఒక 43 మంది సిద్ధారెడ్డి పై వివిధ కోణాలలో విశ్లేషిస్తూ పత్ర సమర్పణ చేశారు. నందిని సిద్ధారెడ్డి సాహిత్య సమాలోచన అంతర్జాతీయ సదస్సు ఈరోజు తో ముగిసింది.

# ఓసి ల మహా ధర్నాకు ఏర్పాట్లు పూర్తి

**- పోలాడి రామారావు.**



**బషీర్ బాగ్ వెలుతురు 13 ఫిబ్రవరి,:**

ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23 న డిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఓసి ల మహా ధర్నాకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు,అధికారుల అనుమతికూడా పొందినట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు .ఈ మహా ధర్నా కు రాష్ట్ర వ్యాప్తంగా ఓసి సామాజిక వర్గీయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ మేరకు డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నాకు 5, ప్రత్యేక రైళ్లలో ఓసి లు కదలి వచ్చుటకు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇందులో హైదరాబాద్ నుంచి ఒకటి, కాజీపేట నుంచి ఒకటి విజయవాడ నుండి మరో రైలు లో వస్తున్నారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఓసి జేఏసీ జాతీయ రాష్ట్రనాయకుల తో నిర్వహించిన సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడారు. అగ్రవర్ణాల్లోని ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు అందక ,ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగి అవకాశాలు కోల్పోయారని మండిపడ్డారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకే ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి బీసీలకు న్యాయం చేయాలి.**

**- బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 13:**

జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.గతంలో కూడా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ గా రిజర్వ్ అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గా అగ్రకులాల వారికి ఇచ్చి బీసీలను మోసం చేశారని ఆ యొక్క తప్పిదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు రెండున్నర సంవత్సరాలు బీసీలకు చైర్మన్ గా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీని ఇప్పుడు నిలబెట్టుకోవాలని అన్నారు.నల్గొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు అన్ని పదవులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి పదవులు అనుభవిస్తున్నారని కనీసం చైర్మన్ లాంటి పదవులైన బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని కోరారు.

# ప్రజా పాలనకు పట్టం కట్టిన ప్రజలు

**- కేటీఆర్ పొగరుబోతు మాటలకు గుణపాఠం**

**- మరోసారి బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టిన ఓటర్లు**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్**

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 13 :**

కేటీఆర్ పొగరు బోతు మాటలకు ప్రజలు గుణపాఠం చెప్పారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. బీఅర్ఎస్, బీజేపీ పార్టీలు కలసి దిగజారి శిఖండి రాజకీయాలకు పాల్పడినప్పటికీ ప్రజలు తెలివిగా బుద్ధి చెప్పారని అన్నారు. మునిసిపల్ ఎన్నికల పలితాలు మరో పది ఏళ్ల పాలనకు నిదర్శనం అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నోచుకోక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడ్డారని అన్నారు. కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ సొంత నియోజక వర్గాల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారని అన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆడలేక మద్దెల దరువు అన్న చందంగా ఉందని అన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యనికి ఓటు వేశారని, ధర్మం, న్యాయం అభివృద్ధి వైపు ప్రజలు ఆలోచన చేశారని అన్నారు. ప్రతి ఎన్నికల్లో ప్రజా ఓటమి ఎదుర్కొంటున్న కేటీఆర్, హరీష్ రావు తీరు మారడం లేదని అన్నారు. మరో పదేళ్ల పాలనతో



తెలంగాణ అభివృద్ధి దశ దిశా మారుతుందని అన్నారు. బీజేపీ, బీఅర్ఎస్ పార్టీలు కలసి అభ్యర్థులను పంచుకున్నారని ఆరోపిం చారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తో ప్రభుత్వం మీద, కాంగ్రెస్ పార్టీపైన ప్రజలు భాధ్యతను మరింత పెంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత గొప్ప ఫలితాల్ని అదించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ నేతలకు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాతలు పెట్టారని అన్నారు. రెండు సార్లు పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని అన్నారు. ప్రజలు గమనించి బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు బుద్ధి చెప్పారని అన్నారు.

# కీసర బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):**

కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి. మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం కిసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల13 నుండి 18 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను శుక్రవారం మాఘబహుళ ఏకాదశి ఉదయం గణపతి పూజ కార్యక్రమంతో ప్రారంభించారు. అంతకుముందు ఆలయం లో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కీసర గుట్ట జాతర కార్యక్రమంలో మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాపోటీలు భక్తులను ఎంతగానో అలరించాయి.

# భారీ స్థానాల్లో కైవశం చేసుకొని విజేతలుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

**- మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు**

**- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు ఎం. రోహిత్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:**

శుక్రవారం రోజున తెలంగాణ మున్సిపల్ ఎలక్షన్స్ రిజల్ట్స్ రావడంతో అందులో కాంగ్రెస్ పార్టీ భారీ స్థానాల్లో కైవశం చేసుకొని విజేతలుగా నిలిచిన సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లోని తెలుగు అకాడమీ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మాజీ కార్పొరేటర్ హిమాయత్ నగర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు ఎలా అయితే శుక్రవారం రోజున మున్సిపల్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ విజయ దంక మోగించిందో రానున్న రోజుల్లో జిహెచ్ఎంసి కూడా కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని బీమాయ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు ఎం. రోహిత్ విచ్చేశారు.

## ఈనెల 15వ తేదీ రోజు సత్యం తండాలో జరిగే సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయ తి మహోత్సవ వేడుకలు

**- సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు హాజరు కావాలని అధికారులకు ఆహ్వాన పత్రిక అందజేసిన గిరిజన నాయకులు**

**- సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు నేనావత్ శ్రీనివాస్ నాయక్, కొర్ర శ్రీనివాస్ నాయక్**

**మంచాల వెలుతురు ఫిబ్రవరి 13:**

మంచాల మండలం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవం సం దర్భంగా సత్యంతండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈనెల15వ తేదీ ఆదివారం ఉదయం10 గంటలకుసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఏర్పాటు కార్యక్రమం ఉంటుంది సేవాలాల్ మ హారాజ్ జయంతి వేడుకలకు హాజరు కావాలని సేవాలాల్ సేన రాష్ట్రనాయకులు శ్రీనివాస్ నాయ క్ కొర్రశ్రీనివాస్ నాయక్ మంచాల మండలంతాహసిల్దార్ వి వి వర ప్రసాదరావుఎంపీడీవో




బాల శంకర్ సూపర్డెంట్ అజీమ్ ఈవోఆర్డి ఉమాదేవి ఎంఈఓ రాందాస్ మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధుకు ఆహ్వాన పత్రిక అందజేశారు ఈసందర్భంగా ఈసందర్భంగా సేవాలాల్ సేననాయకులు మాట్లాడుతూఈనెల15 వ తేదీ రోజుసత్యంతండాలోజరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడు కలకుమంచాల మండలంలోని గిరిజనులుప్రజాప్రతినిధులు గ్రామసర్పంచ్ లు వివిధపార్టీలనాయ కులు కులసంఘాల పెద్దలు ప్రతిఒక్కరు హాజరై సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు విజయ వంతంచేయాలనిఅన్నారు

# ఆసుపత్రుల తనిఖీలను నిర్వహించిన జిల్లా వైద్యాధికారి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**

శుక్రవారం రోజున మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమాగౌరి గారి ఆధ్వర్యంలో, డా. పవన్ ప్రోగ్రాం అధికారి, వసంత, డెమో మరియు సెక్షన్ సిబ్బంది కలిసి ప్రసాద్ హాస్పిటల్, ప్రగతి నగర్ మరియు ఆ యూనిట్ అఫ్ ప్రసాద్ హాస్పిటల్స్, ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో అందిస్తున్న సేవలు, సంబంధిత రికార్డులు, లైసెన్సులు మరియు సర్టిఫికేట్లు, పరిశుభ్రత, ప్రసూతి సేవలు, స్కానింగ్ సేవలు, ఆపరేషన్ థియేటర్ సేవలు తదితర అంశాలను విపులంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత, భద్రతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనల అమలు స్థితిని కూడా సమీక్షించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అంశాలపై నోటీసులు జారీ చేయబడతాయని, లోపాలను సరిదిద్దని యెడల సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా డా. గీతా ప్రోగ్రాం అధికారి గారి అధ్వర్యం లో శ్రీకర హాస్పిటల్, విజయ హాస్పిటల్, రామరాజ్ హాస్పిటల్స్ విస్తృతం గా తనిఖీ చేయడం జరిగినది.




# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో విజయడంక మోగించిన బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ కైవసం

**- 24 వార్డులకు13 బిఅర్ఎస్ గెలుపు, 2 బిజెపి,1 స్వతంత్ర అభ్యర్థి, 8 కాంగ్రెస్ గెలుపు**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 13:**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీఎన్నికల్లో హోరాహోరీ జరిగినపోరులో 24వార్డులో13వార్డులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కౌన్సిలర్ లుగా గెలుపొంది విజయంకమోగించారు రెండువార్డులు బిజెపి కైవసం చేస కోగా మరొక వార్డు స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు 8వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందిఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ13వార్డులుగెలు పొంది ఒంట రిగానే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కైవసం చేసుకుంది ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పార్టీలవారీగా గెలుపొందిన కౌన్సిలర్లు1వార్డు ముత్యాలశ్యామల (బిజెపి) 2వ వార్డు నీళ్ల భాను బాబు(కాంగ్రెస్)3వవార్డుదాసరి మురళీకృష్ణ(స్వతంత్ర) 4వవార్డు కొండ్రుప్రవీణ్ కుమార్ (బిఅర్ ఎస్)5వవార్డు జెర్కొనిమమత రాజు(బి అర్ ఎస్)6వ వార్డు మహమ్మద్ అమీనాబేగం (కాంగ్రెస్) 7వ వార్డు టేకులసుదర్శన్ రెడ్డి(బి అర్ ఎస్)8వ వార్డు వర్త్య రాందాస్ (కాంగ్రెస్)9వ వార్డుదారు రాఘవేందర్ రావు(కాంగ్రెస్)10వ వార్డు దొంతర మోని భార్గవి (కాంగ్రెస్)11వ వార్డు కొండ్రుశ్రీలత (బి అర్ ఎస్)12వ వార్డు కొండిగారి త్రిలోక్ (బి అర్ ఎస్)13వ వార్డు ఇందూరి శ్రీనివాస్ (కాంగ్రెస్) 14వవార్డు ఏదుళ్ళ విజయలక్ష్మి (కాంగ్రెస్)15వ వార్డు క్యామశంకర్ (బి అర్ ఎస్)16వ వార్డు ఆ లువాల జ్యోతి(బి అర్ ఎస్)17వ వార్డు మదుపులక్ష్మమ్మ(బి అర్ ఎస్)18వ వార్డు సిద్ధం భానుప్రి య(బీజేపీ)19వవార్డు ఆకులయాదగిరి(బి అర్ ఎస్)20వ వార్డు జయమంద (బి అర్ ఎస్) 21వ వార్డు చిలుకల బుగ్గ రాములు(బి అర్ ఎస్)22వ వార్డు కప్పరి స్రవంతి(కాంగ్రెస్)23వ వార్డు నీలం శ్వేత(బి అర్ ఎస్)24వ వార్డు గూడూరు గిరీష్(బి అర్ ఎస్)కౌన్సిలర్ లుగా గెలుపొందారు

# కుష్టు వ్యాధిగ్రాస్తులకు సూచనలు

**- జిల్లా వైద్యాధికారి సమక్షంలో చెప్పులు, వైద్య కిట్టుల పంపిణి**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 13:**



శుక్రవారం రోజున అనగా తేదీ. 13/02/2026 న పెద్ద అంబర్పేట్ లోని శాంతినగర్ లెప్రసి కాలనీలో Dr. లలితా దేవి DMHO మరియు Dr. పాపారావు DLO వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగాAnti Leprosy Fortnight (30/01/26 నుండి 13/02/26) ముగింపు కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో DMHO గారు, DLO గారు కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అవసరమైన వారికి కావలసిన MCR చెప్పులు మరియు సెల్ఫ్ కేర్ కిట్ లు పంపిణీ చేయడం జరిగింది. SLAP ప్రెసిడెంట్ ఎం. రమేష్ గారు మరియు కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తులు అడిగిన కొన్ని సదుపాయాలు కల్పిస్తానని Dr. లలితా దేవి DMHO గారు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో SLAP ప్రెసిడెంట్ రమేష్, Dy.DMHO Dr. లక్ష్మీ ప్రసన్న, Dr. ప్రియాంక M.O, PMO సులోచన గారు,CHO లక్ష్మీనారాయణ,DPMOs శాంతిరాజు, మసూద్, సుదర్శన్, లింగ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి మరియు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశాలు,శాంతినగర్ లెప్రసీ కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# నా భార్య గెలుపు..జనసేనానికి గిఫ్ట్

**- విజయలక్ష్మి భర్త నాగేశ్వర రావు**

**నల్గొండ,ఫిబ్రవరి13( వెలుతురు):**

ఉమ్మడి నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డును జనసేన పార్టీ సొంతం చేసుకుంది. 60 ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి విజయ లక్ష్మి గెలుపొందారు. ఆమె విజయంపై భర్త నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలో మర్చిపోలేని రోజన్నారు. ఈ గెలుపు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గిఫ్ట్ అని అన్నారు. జనసేన అడుగులు తెలంగాణలో పడాలన్న జనసేనాని కోరికకు తామిస్తున్న బహుమతి ఇదేనని ఆయన చెప్పుకొచ్చారు. గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న తన భార్యను ఒప్పించి మరీ ఎన్నికల్లో నిలబెట్టానని.. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. తెలంగాణలో జనసేన గెలుపు ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. దాని వెనక తమ కష్టం ఉందని చెప్పారు. తెలంగాణలో పవన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతర పోరాటం చేసినట్లు తెలిపారు. తన భార్యను గెలిపించినందుకు నేరేడుచర్ల ప్రజానీకానికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాగేశ్వరరావు.




ఆర్. దామోదర్ రెడ్డి

ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

## మిర్యాలగూడ మున్సిపల్ జనరల్ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించిన బీసీ లందరికీ అభినందనలు

**- ఇదే స్పూర్తితో ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికల్లో చూపించాలి.**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 13:** జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందిన బీసీ లందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా బీసీలంతా ఏకమయ్యారని ఈ దఫా జనరల్ సీట్లలో బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించారని బీసీ వాదం బలపడిందన డానికి ఈ ఎన్నికలే నిదర్శనం అన్నారు.భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగిన బీసీల ఓట్లు బీసీలకే వేసుకొని బీసీల సత్తా చాటాలన్నారు. ముఖ్యంగా బీసీ యువత చైతన్యమై బీసీల ఓట్లు బీసీలకే అనే నినాదాన్ని ప్రతి ఇంటికి తీసుకొని పోవాలన్నారు. ఇదే స్పూర్తితో త్వరలో జరగబోయే ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీల సత్తా చాటాలని లింగం గౌడ్ పిలుపునిచ్చారు.

## ఇండ్ల పై నుంచి ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ లైన్ చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు

**- దాదాపు 30ఇండ్ల పై నుంచి 11 కేవీ లైన్లు**

**- ప్రమాదం అంచుల్లో ప్రజల ప్రాణాలు**



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 13:** చిట్యాల మండలం ఏలికట్టే గ్రామంలో ప్రమాదకరంగా 11 నెజ విద్యుత్ వైర్లు ఉన్నాయి ఇండ్ల పై నుంచి నుంచి విద్యుత్ లైన్ వెళ్లడంతో బుధవారం రోజు 2వ వార్డు లో పోలగోని రాములు కి సంబంధించిన ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్న తాపీ మేస్త్రి అయితరాజు సైదులు కి విద్యుత్ వైర్లు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. నివాస గృహలపై ప్రమాదకరంగా వున్నా వైర్లను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాము. గతంలో విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. అని 10వ వార్డు సభ్యుడు ఉస్కిళ్ల నాగరాజు వాపోయారు.ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న 11కేవీ లైన్ల ను తక్షణమే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాం.

## యూరియా దొరక్క రైతుల అవస్థలు

## - పట్టించుకోని అధికార గణం...



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 13:**
మండలంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేదిస్తుంది.మండలంలోని ఎరువుల డీలర్లకు ఎవరికైనా సరకు నిల్వ రాగానే డీలర్లు సిండికేటుగా ఏర్పడి సరకు నిల్వలను పంచుకుని తమకు అనుకూలురైన రైతులకు మాత్రమే సరకు వచ్చిన విషయం అందజేసి వారికి మాత్రమే అమ్మకం చేస్తున్నారు.ఒకవేల సరకు నిల్వ మండలంలోని ఏ డీలరుకు వచ్చినా 10-15 నిమిషాలలోనే అయిపోతుంది.దీనివల్ల మిగతా రైతులకు యూరియా ఎపుడు వస్తుందో,ఎపుడు అయిపోతుందో సరైన సమాచారం ఉండకపోవడం వల్ల యూరియా యాప్ లో బుకింగ్ చేసుకోలేక పోతున్నారు.దురదృష్టవశాత్తూ ఈ విషయంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం, లేదా అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం జరుగుతుందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ముందెన్నడు లేని విధంగా యూరియా కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల సాగు కాలంలో నిజమైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతులు రోజుల తరబడి యూరియా దొరకక ఖాళీ చేతులతో తిరిగి వెళ్తుండటంతో వ్యవసాయ పనులు ఆలస్యమవుతున్నాయి. కావున, ఈ విషయంపై సంబందిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి సరైన పర్యవేక్షణ ద్వారా అందరు రైతులకు యూరియా సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు,ప్రజలు కోరుతున్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 13:**
జనం పెల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు హెచ్ ఈ ఓ గోపాల్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా 2027 సంవత్సరశీ నాటికీ కుష్ఠ వ్యాధి రహిత భారత దేశంగా తయారు కావడానికి తొందరగా కుష్ఠ వ్యాధి గుర్తింపు,చికిత్స,అంగవైకల్యం లేకుండ తమ వంతు గా కుటుంబలో సమాజంలో కృషి చేస్తామని విద్యార్థిని లచే అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేపించడం టీజీస్ & జేసీ ( బాలికల) పాఠశాల జనశీపల్లి లో జరిగినది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఆశ వర్కర్ ధనలక్ష్మి, సరిత లు పాల్గొన్నారు.ఇప్పటి వరకు మశూచి, పోలియో వ్యాధులు నిర్మలించ బడినవో అదే విధంగా కుష్ఠ వ్యాధి 2027 నాటికీ నిర్మూలించ బడాలని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగినది.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప పీర్ అసెస్మెంట్ టీం






**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 13:**
రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం పీర్ అసెస్మెంట్ టీం శంకర్ నాయక్ బృందం పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి వైద్యులు ,వైద్య సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్వేతా ప్రియాంక, సివిల్ సర్జన్ పి. వీరన్న, వైద్యులు రాజగోపాల్, మాధవాచారి, శ్రీనివాస్, దేవేందర్, నవీన్ సింగ్, స్వాతి బాయి ,వీణ, రజిని, వరుణ్ రెడ్డి, సుమంగళి, హెడ్ నర్సులు సువర్ణ, సోలి, జ్యోతి, నర్సింగ్, పారామెడికల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### అన్నపర్తి శేఖర్ గారిని ఓడగొట్టి పైశాచిక ఆనందం పొందుతున్న పాల్

అవకాశం ఉంటే పాలు పోటీ చేసే ఆలోచన ఉంది
ఒక్కడి కోసం మొత్తం నాయకత్వమే పని చేసింది అంటే? శేఖరన్నా అంటే వెన్నులో వణుకు
ఓడిన ప్రజల మనసులలో గెలిచాడు

చండూర్ వెలుతురు ఫిబ్రవరి 13:

## మునుగోడు నియోజకవర్గం లోని చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయం

**- చండూరు లో విజయోత్సవ ర్యాలీ**

**- విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**







**చండూరు వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 13:**
కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి మాట్లాడుతూ చండూరు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తా నా మీద నమ్మకంతో పార్టీ మీద నమ్మకంతో నిలబడ్డ అభ్యర్థుల మీద నమ్మకంతో గెలిపించిన వారందరికీ శుభాకాంక్షలు గతంలో గెలిచిన వారిలాగా భూకబ్జాలు పంచాయతీలు చేయము చండూరు ప్రజలను కడుపులో పెట్టుకుంటాం గెలిచిన ఏడుగురు వార్డు కౌన్సిలర్ల తరఫున మాటిస్తున్న... ఎవరికి కష్టమొచ్చినా కుటుంబ సభ్యుడి లాగా ఉంటాం కడపలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పులివెందుల ఎట్లనో... మునుగోడు రాజ్ గోపాల్ రెడ్డికి అట్ల మునుగోడు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ప్రాణం పోయినా చేయడు రాజగోపాల్ రెడ్డి ఎంతోమంది యువకులు మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారు వారిని కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది రాబోయే మూడు సంవత్సరాలలో చండూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా ఇండ్లు లేని పేదవారికి ప్రభుత్వ భూమిని గుర్తించి వార్డుకు 50 మంది చొప్పున పేదవారికి ఇండ్లు కట్టించి ఇస్తా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజ్ గోపాల్ రెడ్డి గారి డైరెక్షన్ తో సిపిఐ కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయి చండూరు మున్సిపాలిటీని సిపిఐ కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కైవసం చేసుకున్నాయి రాజగోపాల్ రెడ్డి ప్రతి పేదవాని గుండెలో ప్రేమగా నిలబడతాడు ప్రజల కోసం తపన పడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వినూత్నంగా ఆలోచిస్తారు రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ సిపిఐ పార్టీలు ఐక్యంగా సాగితే నియోజకవర్గంలో తిరుగు ఉండదు కలిసికట్టుగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటాం..

## లింగోద్భవంలో భక్తులు పాల్గొనండి

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి పది గంటల 30 నిమిషాలకు లింగోద్భవ కార్యక్రమాన్ని చండీ ఉపాసకులు, బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ,శిష్య బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ బాధ్యులు తెలిపారు. శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి రోజున లయకారుడు, శివయ్య విశిష్టతను తెలియజేయనున్న కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర బ్రహ్మసూత్ర లింగాన్ని దర్శించుకుని బోలా శంకరుడి కృపా కటాక్షాలు పొందాలన్నారు.





# బస్తీ దవాఖానాల ఆకస్మిక తనిఖీ




**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 13:** రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి గారు ఈరోజు హయత్ నగర్ వార్డు కార్యాలయం పరిధిలోని అర్బన్ ప్రైమెరీయల్ సెంటర్ ,బస్తీ దావఖాన ,హయత్ నగర్ ,యు పి హెచ్ సి ఈ రంగనాయకుల గుట్ట ,బస్తీ దావఖానా రంగనాయకుల గుట్ట ,మరియు బస్తీ దవాఖాన మునగనూర్ ,కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు పరిశీలన సందర్భంగా ఓ పి రిజిస్టర్ హాజరు రిజిస్టర్ మందుల లభ్యత రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను సవివరంగా పరిశీలించారు అందుబాటులో ఉన్న మందులు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు సిబ్బందికి రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ,సమయపాలన పాటించాలని ,రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ,మరియు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి కోరారు రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి గారు శుక్రవారం రోజున బస్తీ దావఖాన ఎస్సీ కాలనీ ఇబ్రహీంపట్నం ,సాగర్ కాంప్లెక్స్ బీఎన్ రెడ్డి నగర్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు పరిశీలన సందర్భంగా ఓ పి రిజిస్టర్ హాజరు రిజిస్టర్ మందుల లభ్యత రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను సవివరంగా పరిశీలించారు అందుబాటులో ఉన్న మందులు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు సిబ్బందికి రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ,సమయపాలన పాటించాలని ,రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ,మరియు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి కోరారు

# కట్టుదిట్టంగా ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ పూర్తి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026 లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్ కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బ్యాలెట్ లెక్కింపు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలియాబాదు మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 8), బిఆర్ ఎస్ ( 7 ), బిజెపి (3 ), బిఎస్పి ( 1 ), స్వతంత్ర అభ్యర్థి ఒకరు, మూడుచింతల పల్లి మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 9 ), బిఆర్ ఎస్ ( 14 ), బిజెపి (1 ), ఎల్లంపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ (8 ), బిఆర్ ఎస్ (12 ), బిజెపి ( 4 ), అభ్యర్థులుగా గెలుపొందారు. వారందరికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన కాశీనాథ్ ఆలయం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని అతి పురాతనమైన కాశీ విశ్వనాథ ఆలయంలో రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేద స్మార్త ప్రధాన అర్చకులు గురు రాజశర్మ శుక్రవారం తెలిపారు. శనివారం గణపతి పూజ, ధ్వజారోహణ అంకురార్పణ, సాయంత్రం పార్వతీ విశ్వనాథునికి శేష వాహనంపై ఊరేగింపు. ఆదివారం మహాశివరాత్రి రోజు సుప్రభాత సేవలు,మహాన్యాస రుద్రాభిషేకం, అర్చన, సాయంత్రం నంది వాహనంపై ఊరేగింపు, అర్ధరాత్రి లింగోద్భవం ఉంటుందన్నారు. పై కార్యక్రమాలలో నారాయణ్ ఖేడ్ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బోలాశంకరుని కృపాకటాక్షాలు పొందాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# ముందే చెప్పాం సాధించి చూపించాం..



- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఇది మా కానుక
- పన్నెండేళ్ల అభివృద్ధిని ప్రజలు స్వాగతించారు..
- ప్రజల అభిమానానికి ఋణపడి ఉంటా..
- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు, వారికి నా పాదాభివందనం..
- బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం..
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం..
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు వెలుతురు ప్రతినిధి:** గత 12 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని.. ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలైన గడ్డపోతారం గుమ్మడిదల జిన్నారం ఇంద్రేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పు తో గట్టి గుణపాఠం చెప్పారని తెలిపారు. గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో..మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని, నేటి ఫలితాలతో ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైందన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని, తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు. తమను నమ్మి ఓటేసి ఘనవిజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలిటీల ప్రజానీకానికి.. కృషి చేసిన కార్యకర్తలకు ఋణపడి ఉంటామని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

# వర్గ పోరు కొంపముంచింది?


**-గెలువాల్సిన సీట్లను కోల్పోయింది.**

**- తొలిసారి కామారెడ్డి మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగర నుందా?**





**కామారెడ్డి ప్రతినిధి (వెలుతురు)ఫిబ్రవరి 13** కామారెడ్డి మున్సిపాలిటీ లో హంగ్ ఏర్పడింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ పోరు హంగ్ ఏర్పాటుకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ వర్గ పోర్ బిజెపి పార్టీకి కలిసి వచ్చింది, కామారెడ్డి ఎమ్మెల్యేగా వెంకటరమణ రెడ్డి అన్ని తానే ప్రచారం చేశారు. ఆయన చేసిన ప్రచారం సామాన్యులను సైతం ఆలోచింపజేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పడ్డ ఇప్పటివరకు, కామారెడ్డి పట్టణంలో బిజెపికి గట్టిపట్టుంది, అయితే సింగిల్ డిజిట్ కే పరిమితమైంది. గతంలో 8 సభ్యులు బిజెపి కౌన్సిలర్ గెలవగా, ప్రస్తుతం16కు చేరింది 20 సభ్యులు కౌన్సిలర్ గా గెలుస్తామనుకున్న బిజెపి 16 తో సరిపెట్టుకుంది, కాంగ్రెస్ పార్టీ బోల్తా పడింది. అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ నాయకులు భావించినప్పటికీ వర్గపోరు కొంపముంచింది. ఇటు బిజెపికి, అటు బిఆర్ఎస్ పార్టీకి లాభం చేకూర్చేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేశారు. టిఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు దక్కాయి, 3 స్థానాలు స్వతంత్ర సభ్యులు గెలుపొందారు. కింగ్ మేకర్ గా భారత రాష్ట్ర సమితి ఏర్పడింది. బి ఆర్ఎస్ పార్టీ సపోర్ట్ లేకుండా కామారెడ్డి మున్సిపల్ ను కైవసం చేసుకోవడం ఈరుపాటిలకు వీలు కాదు? బిఆర్ఎస్ సహాయం తప్పనిసరి! కామారెడ్డి మున్సిపాలిటీ పై మొదటిసారిగా బిజెపి జెండా ఎగురుతుందా? ఏమైనా రాజకీయాలు జరుగుతాయా? అనేది పలు అనుమానాలకు తావిస్తుంది.? బిజెపి నాయకత్వం, కాంగ్రెస్ నాయకత్వం, బి ఆర్ఎస్ నాయకత్వం హోరా హోరి ప్రచారం నిర్వహించినప్పటికీ ఏ ఒక్కరికి పూర్తిస్థాయి మెజార్టీ లభించలేదు. కాంగ్రెస్, టీఆర్ఎస్ బలం తగ్గితే, బిజెపి బలం రెండింతలు పెరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీ పై తొలిసారిగా బీజేపీ జెండా ఎగురు ఉందా? అవునని సంకేతాలు ఉన్నాయి? కామారెడ్డి మున్సిపాలిటీలో పాగావేయాలని జనసేన పార్టీ 9 స్థానాల్లో పోటీ చేసింది. జనసేన పార్టీ ఖాతా తెలవలేదు. బిజెపి గెలువాల్సిన సీట్లలో జనసేన రూపంలో తగ్గాయి. సిపిఎం పార్టీ మూడు స్థానంలో పోటీ చేసి ఖాతా తెరవలేదు. గెలిచే అభ్యర్థులకు గట్టి పోటీని ఇచ్చింది. ఏదేమైనప్పటికీ కామారెడ్డి బల్దియా పై జెండా ఏ పార్టీ ఎగురవేస్తుందనేది, రాజకీయాలు ఎలా మారుతాయి అనేది చూడాల్సి ఉంది.!

# కామారెడ్డి బల్దియా విజేతలు వీరే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(వెలుతురు) ఫిబ్రవరి 12** కామారెడ్డి మున్సిపల్ లో 49 వార్డుల కౌంటింగ్ కలెక్టర్ ప్రాంగణంలోని కార్యాలయం సమీపంలోని ఏ ఎమ్ సీ గోదాంలో శుక్రవారం నిర్వహించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహేష్, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోతిలాల్, మూడో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ బబ్లు, నాలుగవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జావిద్, ఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి త హాసిన్ ఉన్నిసా, ఆరవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నీట్టు గంగాధర్, 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఫారిన్, ఎనిమిదో వార్డ్ బిజెపి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, తొమ్మిదవ వార్డ్ బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి, పదవ వార్డ్ బిజెపి అభ్యర్థి కాసర్ల మాధవి, 11వ వార్డు బిజెపి అభ్యర్థి కాసర్ల రాణి శ్రీనివాస్, 12వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి లలిత, 14వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రామ్ శెట్టి హర్షిత, 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సూరోజ్ వనిత, 16వ వార్డ్ బిజెపి అభ్యర్థి యాడారం ప్రియాంక, 17 వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి లోలం శ్రీనివాస్, 18 వ వార్డు, 19వ వార్డు బిజెపి అభ్యర్థి భాను ప్రకాష్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం సావిత్రి, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాటి లావణ్య, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్రిన్ సుల్తానా, 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సుల్తానా బేగం, 24వ వార్డ్ 25వ వార్డు బిజెపి అభ్యర్థి డాకి అరవింద్ రాజ్, 26వ వార్డు బిజెపి అభ్యర్థి గంట మధు కృష్ణ, 27వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి గోపు బాలమణి, 28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మామిండ్ల లక్ష్మణ్, 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజాద్, 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఫాతిమా, 31 వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి సయ్యద్ అజీజ్, 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్యార అఖిల, 33 వ వార్డు బిజెపి అభ్యర్థి కుంటా లక్ష్మారెడ్డి, 34వ వార్డు బిజెపి అభ్యర్థి గాండ్ల సుజిత, 35వ వార్డు బిజెపి అభ్యర్థి భోజన్న గారి వినోద, 36వ వార్డు బిజెపి అభ్యర్థి కైరాహుల్ గౌడ్, 37వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి అరకల ప్రభాకర్ యాదవ్, 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి, 39వ వార్డ్ బిజెపి అభ్యర్థి మోటూరి శ్రీకాంత్, 40 వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సాహెబ్ నాగమణి, 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కాళ్ల రాజమణి, 42వ వార్డు బిజెపి అభ్యర్థి పెద్ద బోయిన శ్వేత, 43 వ వార్డు బిజెపి అభ్యర్థి తోట వంశీకృష్ణ, 44వ వార్డు బిజెపి అభ్యర్థి ప్రీతి, 45వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణుగోపాల్, 46వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి స్వప్న, 47 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గరిగంటి లక్ష్మీనారాయణ, 48 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ సుల్తానా, 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరు లో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు, వారికి కౌన్సిలర్ లు గా నియామక పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్లు అందజేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 :** సంగారెడ్డి జిల్లా :- ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉన్నతస్థాయి అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. చీఫ్ సెక్రటరీగా వి.కీర్తన, విద్యాశాఖ మంత్రిగా మేవీన్,కలెక్టర్ గా మునజ్జ,ఆర్డేడిగా సోబియా,సబ్ కలెక్టర్ గా చందన,డిఈఓ గా జ్ఞానవర్షిత, ప్రధానోపాధ్యాయులుగా స్వాతి,ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖేడ్ ఎస్సై శ్రీశైలం హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు



సాధించాలని,నిరంతర కఠోర శ్రమ ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుబూతులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం




పాల్గొన్నారు.

# పుర పోరులో కాంగ్రెస్ హవా

**- ఖేడ్ బల్దియా కాంగ్రెస్ కైవసం**



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 :** నారాయణఖేడ్ మున్సిపల్ లో కాంగ్రెస్ విజయ దంకా మోగించింది. పట్టణంలో 15 వార్డులు ఉండగా 11 వార్డులలో కాంగ్రెస్ గెలవగా, మూడు వార్డులలో బీఆర్ఎస్,ఒక వార్డులో బీజేపీ ఖాతా ఓపెన్ చేసింది. పట్టణంలో కొన్ని వార్డుల్లో భారీ మెజార్టీలు రాగా, కొన్ని వార్డులలో సింగిల్,



డబుల్ డిజిట్లతో అభ్యర్థులు బయటపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఊహించిన ఫలితాలే వచ్చినప్పటికీ కొన్ని వార్డులలో అభ్యర్థుల తలరాతలు తలకిందులయ్యాయి. కాంగ్రెస్ విజయం పట్ల ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎనిమిదవ వార్డ్ మెంబర్ నగేష్ షెట్కార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ 15 వార్డులు 1వ వార్డు పత్రి లలిత (బీజేపీ),2వ వార్డు సురేఖ విఠల్ (కాంగ్రెస్),3వ వార్డు స్వప్న అభిషేక్ షెట్కార్ (బీఆర్ఎస్),4వ వార్డు దారం శంకర్ (కాంగ్రెస్),5వ వార్డు కర్ర మహేష్ (కాంగ్రెస్),6వ వార్డు భగవాన్ లక్మాన్ (కాంగ్రెస్),7వ వార్డు విజయ్ బుజ్జి (బీఆర్ఎస్),8వ వార్డు నగేష్ కుమార్ షెట్కార్ (కాంగ్రెస్),9వ వార్డు బాణపూర్ రాజు (కాంగ్రెస్),10వ వార్డు ఫర్హాన బేగం (కాంగ్రెస్),11వ వార్డు చీలపల్లి రుక్మిణి (కాంగ్రెస్),12వ వార్డు మొహ్మద్ షారుఖ్ ఖాన్ (కాంగ్రెస్),13వ వార్డు వివేకానంద (కాంగ్రెస్) విజయం,14వ వార్డు సాజియా తరనుమ్ (కాంగ్రెస్), 15వ వార్డు రూబినా నజీబ్ (బీఆర్ఎస్) నుండి విజయం సాధించారు.

## నెక్సాస్ టెక్నో స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫేయిర్




**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ విద్యార్థుల యొక్క సృజనాత్మకను వెలుగు దేశి ఆలోచన విధానం నేటి ప్రపంచానికి ఉపయోగపడే విధంగా ఉండాలని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి అన్నారు. పట్టణంలోని నెక్సాస్ టెక్నో స్కూల్‌లో విజ్ఞానోత్సాహాన్ని పెంపొందించే ఉద్దేశంతో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ శాస్త్రీయ అంశాలపై రూపొందించిన సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, రోబోటిక్స్, బయాలజీ నమూనాలు మరియు టెక్నాలజీ ఆధారిత మోడళ్లతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతి ప్రాజెక్టులో విద్యార్థుల ఆలోచనాశక్తి, పరిశోధనా దృక్పథం మరియు ప్రాయోగిక పరిజ్ఞానం స్పష్టంగా ప్రతిబింబించాయి. ఈ సైన్స్ ఫెయిర్‌ను సందర్శించిన తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను మెచ్చుకుని అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి సమగ్ర వివరణ ఇవ్వడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆవిష్కరణలతో ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## నేరేడుచర్లలో జనసేన బోణీ

**- 14వ వార్డులో గెలుపొందిన ఆరూరి విజయలక్ష్మి**

**సూర్యాపేట,ఫిబ్రవరి13( వెలుతురు):**
జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరఫున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయలక్ష్మి గెలపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్త శక్తిగా ఎదగాలని చూస్తున్న జనసేనకు ఈ గెలుపు ప్రోత్సాహాన్ని ఇస్తోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయా అనే అంశాన్ని జనసేన పార్టీ నిర్ణయించాలి.

## సంగారెడ్డి,సదాశివపేటలో కాంగ్రెస్ హవా

**- విజయంపై జగ్గారెడ్డి హర్షం**

**సంగారెడ్డి,ఫిబ్రవరి13( వెలుతురు):**
సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు. ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

## పటాన్‌చెరులో చక్రం తిప్పిన గూడెం

**- ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ గెలుపు**

**సంగారెడ్డి,ఫిబ్రవరి13( వెలుతురు):**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ జోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో ఏ ఒక్క చోట కూడా కాంగ్రెస్‌కు మెజార్టీ వార్డులు దక్కలేదు. గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం అయ్యాయి. గుమ్మడిదలలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందగా, గడ్డపోతారంలో కూడా స్పష్టమైన ఆధిక్యంతో పార్టీ విజయం సాధించింది. మిగిలిన మూడు మున్సిపాలిటీలైన ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారంలోనూ బీఆర్ఎస్‌కు అత్యధిక వార్డులు దక్కాయి. మున్సిపల్ ఎన్నికల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి చక్రం తిప్పారు. మున్సిపల్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరిన మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరకుండానే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ గెలుపునకు విస్తృతంగా కృషి చేశారు. ఆయన మద్దతుతోనే బీఆర్ఎస్ ఈ ఐదు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం సాధించినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

## సుల్తానాబాద్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా

**- 15 స్థానాల్లో 12 గెలుచుకున్న హస్తం పార్టీ**

**పెద్దపల్లి,ఫిబ్రవరి13( వెలుతురు):**
సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గానూ 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 1వ వార్డు: కాంగ్రెస్ – ఈర్ల స్వరూప,2వ వార్డు : కాంగ్రెస్ – గాజుల రాజమల్లు,3వ వార్డు: బీజేపీ – కందునూరి సమత,4వ వార్డు: కాంగ్రెస్ – బిరుదు కృష్ణ,5వ వార్డు: కాంగ్రెస్ – గరిగే శోభారాణి,6వ వార్డు: కాంగ్రెస్ – బాకం సాయికిరణ్,7వ వార్డు: కాంగ్రెస్ – వర ప్రదీప్,8వ వార్డు: కాంగ్రెస్ – చింతల రాజు,9వ వార్డు: కాంగ్రెస్ – టికే ప్రభాకర్,10వ వార్డు: కాంగ్రెస్ – అంతటి పుష్పలత 11వ వార్డు: బీఆర్ఎస్ – కల్వల శంకరమ్మ,12వ వార్డు: ఏఐఎఫ్‌బీపీ – అమిరిశెట్టి శ్రావణి,13వ వార్డు: కాంగ్రెస్ – సిద్ధ తిరుపతి,14వ వార్డు: కాంగ్రెస్ – వేగోళం పద్మ,15వ వార్డు: కాంగ్రెస్ – గాదాసు మంజుల గెలుపొందారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొందని పలితాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఆయాపార్టీల విజయం పరిశీలిస్తే...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 3, బీజేపీ 2, ఇతరులు 0), భువనగిరి ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5), చౌటుప్పల్ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),మోత్కూరు ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1),పోచంపల్లి ( వార్డుల సంఖ్య:13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 1,ఇతరులు 1), యాదగిరి గుట్ట ( వార్డుల సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 1),హుజూర్‌నగర్ ( వార్డుల సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 5),కోదాడ ( వార్డుల సంఖ్య: 35) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 26, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 6), నేరేడుచర్ల ( వార్డుల సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1),సూర్యాపేట (వార్డుల సంఖ్య: 48) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 13, బీజేపీ 1, ఇతరులు 3),తిరుమలగిరి (వార్డుల సంఖ్య: 15) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 0),చండూర్ ( వార్డుల సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).,చిట్యాల ( వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 1).దేవరకొండ ( వార్డుల సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).హాలియా (వార్డుల సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0). మిర్యాలగూడ ( వార్డుల సంఖ్య: 48): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 2). నందికొండ (వార్డుల సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 0). ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి ఈ జిల్లా కంచుకోట. ఈ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ.. అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది. పలు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటింది. జిల్లాలో 10 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది. చేర్యాల ( వార్డులు సంఖ్య: 12 ): బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 0).,దుబ్బాక ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 11, బీజేపీ 2, ఇతరులు 3).,గజ్వేల్ ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 1).,హుస్నాబాద్ ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0).అందోలు – జోగిపేట ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 1).గడ్డపోతారం ( వార్డులు సంఖ్య: 18) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 14, బీజేపీ 0, ఇతరులు 1).,గుమ్మడిదల ( వార్డులు సంఖ్య: 22) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1).,ఇంద్రేశం (వార్డులు సంఖ్య: 18) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 9, బీజేపీ 2, ఇతరులు 1).,ఇస్నాపూర్ ( వార్డులు సంఖ్య: 26) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 0, ఇతరులు 4). జిన్నారం ( వార్డులు సంఖ్య: 20) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 8, బీజేపీ 4, ఇతరులు 2). కోహిర్ (వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2). నారాయణ్‌ఖేడ్ (వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0) సదాశివపేట్ ( వార్డులు సంఖ్య: 26) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 7, బీజేపీ 1, ఇతరులు 1). సంగారెడ్డి ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 4). జహీరాబాద్ ( వార్డులు సంఖ్య: 37) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 3, ఇతరులు 5) మెదక్ ( వార్డులు సంఖ్య: 32) : బీఆర్ఎస్. ( కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఇతరులు 1) నర్సాపూర్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 5, బీజేపీ 4, ఇతరులు 0). రామాయంపేట ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0) తూప్రాన్ ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్. ( కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 9, బీజేపీ 3, ఇతరులు 0). ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలు కైవసం చేసుకుంది. కానీ నారాయణపేట మున్సిపాలిటీ మాత్రం బీజేపీ ఖాతాలో పడింది. ఇక అలంపూర్, అమరచింత మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. భూత్పూర్ ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 1, బీజేపీ 2, ఇతరులు 0).దేవరకద్ర ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ1, ఇతరులు 1).కోస్గి ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 0, బీజేపీ 0, ఇతరులు 0). మద్దూరు ( వార్డులు సంఖ్య: 16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1). మక్తల్ ( వార్డులు సంఖ్య: 15/16) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 0, బీజేపీ 3, ఇతరులు 0). నారాయణపేట ( వార్డులు సంఖ్య: 24): బీజేపీ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 2, బీజేపీ 11, ఇతరులు 4) అలంపూర్ ( వార్డులు సంఖ్య: 10): హంగ్ (కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 5 గెలుచుకుంది).గద్వాల్ ( వార్డులు సంఖ్య: 37) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 11, బీజేపీ 7, ఇతరులు 3).,అయిజ ( వార్డులు సంఖ్య: 20): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 0).,వడ్డేపల్లి ( వార్డులు సంఖ్య: 10): స్వతంత్రులు.. 8 వార్డుల్లో గెలుపొందారు. కాంగ్రెస్ (1), బీఆర్ఎస్ (1) గెలుపొందింది.,అమరచింత ( వార్డులు సంఖ్య: 10) : హంగ్ (కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1),ఆత్మకూరు ( వార్డులు సంఖ్య: 10) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0)., కొత్తకోట ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 1).,పెబ్బేరు ( వార్డులు సంఖ్య:12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).వనపర్తి ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 8, బీజేపీ 2, ఇతరులు 3).కల్వకుర్తి ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).కొల్లాపూర్ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 0).నాగర్‌కర్నూలు ( వార్డులు సంఖ్య: 24): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).షాద్‌నగర్ ( వార్డులు సంఖ్య: 28) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 5).కొడంగల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1). ఆమనగల్ ( వార్డులు సంఖ్య: 15) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 0). ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, బీజేపీ 0, ఇతరులు 5).,స్టేషన్ ఘన్‌పూర్ ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 0).,నర్సంపేట ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 2).,వర్ధన్నపేట ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 1). పరకాల ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 6, బీజేపీ 3, ఇతరులు 0). డోర్నకల్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0). కేసముద్రం ( వార్డులు సంఖ్య: 16) : హంగ్ (కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8).,మహబూబాబాద్ ( వార్డులు సంఖ్య: 36): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 11, బీజేపీ 1, ఇతరులు 11).మరిపెడ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 1).తొర్రూర్ ( వార్డులు సంఖ్య: 16): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).భూపాలపల్లి ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇతరులు 2).ములుగు ( వార్డులు సంఖ్య: 20): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 2). ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ..చొప్పదండి ( వార్డులు సంఖ్య: 14) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 3, ఇతరులు 0).హుజూరాబాద్ ( వార్డులు సంఖ్య: 30) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8, బీజేపీ 5, ఇతరులు 1).జమ్మికుంట ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 4).ధర్మపురి ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 0).జగిత్యాల ( వార్డులు సంఖ్య: 50): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 23, బీఆర్ఎస్ 4, బీజేపీ 6, ఇతరులు 17).కోరుట్ల ( వార్డులు సంఖ్య: 33) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, ఇతరులు 1).మెట్‌పల్లి ( వార్డులు సంఖ్య: 26) : బీజేపీ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 6, బీజేపీ 10, ఇతరులు 4).రాయికల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 5, ఇతరులు 1).సిరిసిల్ల ( వార్డులు సంఖ్య:39): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 27, బీజేపీ 5, ఇతరులు 1).వేములవాడ ( వార్డులు సంఖ్య: 28): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 2).మంథని ( వార్డులు సంఖ్య: 13) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1).పెద్దపల్లి ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 7).సుల్తానాబాద్ ( వార్డులు సంఖ్య: 15) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 1, బీజేపీ 1, ఇతరులు 1).ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రులు హవా చాటారు. ఏదులాపురం ( వార్డులు సంఖ్య: 32) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 6).,కల్లూరు ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 7, బీజేపీ 0, ఇతరులు 1).,మధిర ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 3).,సత్తుపల్లి ( వార్డులు సంఖ్య: 23) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 6, బీజేపీ 0, ఇతరులు 0).వైరా ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 0, ఇతరులు 3).అశ్వారావుపేట ( వార్డులు సంఖ్య: 22) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 2, బీజేపీ 1, ఇతరులు 2).ఇ÷-లలెందు ( వార్డులు సంఖ్య: 24) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 3, బీజేపీ 0, ఇతరులు 2).ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలావుంది. ఆదిలాబాద్ ( వార్డులు సంఖ్య: 49): బీజేపీ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, బీజేపీ 21, ఇతరులు 11).భైంసా ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఖానాపూర్ ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 4, బీజేపీ 4, ఇతరులు 1).నిర్మల్ ( వార్డులు సంఖ్య: 42): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 24, బీఆర్ఎస్ 2, బీజేపీ 13, ఇతరులు 3).ఆసిఫాబాద్ ( వార్డులు సంఖ్య: 20): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9, బీజేపీ 0, ఇతరులు 4).కాగజ్ నగర్ ( వార్డులు సంఖ్య: 30): బీఆర్ఎస్ (కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 11, బీజేపీ 5, ఇతరులు 5).బెల్లంపల్లి ( వార్డులు సంఖ్య: 34) : హంగ్.. (కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 14, బీఆర్ఎస్ 1, బీజేపీ 5, ). చెన్నూరు ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 2, ఇతరులు 1). క్యాతనపల్లి ( వార్డులు సంఖ్య: 22): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 10, బీజేపీ 0, ఇతరులు 5). లక్షెట్టిపేట ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 1, ఇతరులు 0). రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ( వార్డులు సంఖ్య: 18): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4, బీజేపీ 3, ఇతరులు 0).ఇబ్రహీంపట్నం ( వార్డులు సంఖ్య: 24): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 13, బీజేపీ 2, ఇతరులు 1). మొయినాబాద్ ( వార్డులు సంఖ్య: 26): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 7, బీజేపీ 4, ఇతరులు 5). శంకర్‌పల్లి ( వార్డులు సంఖ్య: 15): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 2). పరిగి ( వార్డులు సంఖ్య: 18): హంగ్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8, బీజేపీ 0, ఇతరులు 2). తాండూర్ ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 12, బీజేపీ 3, ఇతరులు 2). వికారాబాద్ ( వార్డులు సంఖ్య: 34) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 11, బీజేపీ 4, ఇతరులు 3). అలియాబాద్ ( వార్డులు సంఖ్య: 20) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 7, బీజేపీ 3, ఇతరులు 2). మూడుచింతలపల్లి ( వార్డులు సంఖ్య: 24) : బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 14, బీజేపీ 1, ఇతరులు 0). ఎల్లంపేట ( వార్డులు సంఖ్య: 24): బీఆర్ఎస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 12, బీజేపీ 4, ఇతరులు 0). ఉమ్మడి నిజామాబాద్‌లో ఆర్మూరు ( వార్డులు సంఖ్య: 36) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 5, బీజేపీ 8, ఇతరులు 4).భీమ్‌గల్ ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 4, బీజేపీ 0, ఇతరులు 0). బోధన్ ( వార్డులు సంఖ్య: 38) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 5, బీజేపీ 3, ఇతరులు 13). బాన్సువాడ ( వార్డులు సంఖ్య: 19) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 2). బిచ్కుంద ( వార్డులు సంఖ్య: 12) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 2, బీజేపీ 0, ఇతరులు 0). కామారెడ్డి ( వార్డులు సంఖ్య: 49) : కాంగ్రెస్ ( కాంగ్రెస్ 19, బీఆర్ఎస్ 10, బీజేపీ 18, ఇతరులు 2). ఎల్లారెడ్డి ( వార్డులు సంఖ్య: 12): కాంగ్రెస్ ( కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 1, బీజేపీ 0, ఇతరులు 1). ఈఫలితాల అనంతరం హంగ్ ఏర్పడిన కొన్నిచోట్ల క్యాంప్ రాజకీయాలు మొదలయ్యాయి. 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఎన్నుకుంటారు.

# కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ.

**మేడ్చల్ మల్కాజ్గిరి ఫిబ్రవరి13( వెలుతురు)**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్



బాక్సను నిర్దేశిత కౌంటింగ్ హాల్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల



పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బ్యాలెట్ లెక్కింపు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలియాబాదు మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 8), బిఆర్ ఎస్ ( 7 ), బిజెపి (3 ), బిఎస్పి ( 1 ), స్వతంత్ర అభ్యర్థి ఒకరు, మూడుచింతల పల్లి మున్సిపాలిటిలో కాంగ్రెస్ ( 9 ), బిఆర్ ఎస్ ( 14 ), బిజెపి (1 ), ఎల్లంపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ (8 ), బిఆర్ ఎస్ (12 ), బిజెపి ( 4 ), అభ్యర్థులుగా గెలుపొందారు. వారందరికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

## చండూరులో హస్తం హవా

**- 10 వార్డుల్లో 6 గెల్చుకున్న కాంగ్రెస్**

**నల్లగొండ, ఫిబ్రవరి13( వెలుతురు)**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా కొనసాగింది. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది.



మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. 1వ వార్డు: బీఆర్ఎస్ – తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,2వ వార్డు: కాంగ్రెస్ – బుషిపాక వాసు,3వ వార్డు: బీఆర్ఎస్ – సామ సుజాత యాదవ రెడ్డి,4వ వార్డు: సీపీఐ – జెల్లా ధనమ్మ,5వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రెడ్డి మధు ,6వ వార్డు: కాంగ్రెస్ – కోడి శ్రీనివాసులు,7వ వార్డు: కాంగ్రెస్ – కోడి సుష్మ వెంకన్న, 8వ వార్డు: కాంగ్రెస్ – భూతరాజు దశరథ, 9వ వార్డు: కాంగ్రెస్ – కలిమికొండ జనార్ధన్, 10వ వార్డు: కాంగ్రెస్ – కటకం రమేశ్ గెలుపొందారు.

## నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ 16 అభ్యర్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13:**
హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ లో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం. నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ 16 అభ్యర్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలు ఆశీర్వదించి ఇచ్చిన ఈ విజయంతో నిరంతరం ప్రజా సేవలో ఉండాలని నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారికి కష్టాల్లో అండగా ఉంటూ వార్డు అభివృద్ధికి దోహదపడాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్. కౌన్సిలర్ లుగా ప్రజలు నమ్మి గెలిపించిన మీరు వార్డు అభివృద్ధిలో మార్పులు చేపట్టాలని ఆకాంక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత



- మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి13 వెలుతురు:**
ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ÷ఫైల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎపి అసెంబ్లీలో బడ్జెట్



- బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్

**అమరావతి,ఫిబ్రవరి13 వెలుతురు:**
2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ లాంఛనంగా బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీలో ఉదయం 11:15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్ట నున్నారు. బడ్జెట్ మొత్తం దాదాపు రూ.3.45-3.50 లక్షల కోట్లు ఉండే అవకాశముందని అంచనాలున్నాయి.. అయితే, బడ్జెట్‌కు ముందే.. అంటే రేపు ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షనత ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది.. ఈ సమావేశంలో ఏపీ బడ్జెట్2026-27కు ఆమోదముద్ర వేయనుంది మంత్రివర్గం.. ఆ తర్వాత ఉదయం 11.10 గంటలకు ఏపీ అసెంబ్లీ ప్రారంభం కానుండగా.. 11.15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు.. శాసన మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఏపీ బ్జడెట్ 2026-27 అభివృద్ధి, సంక్షేమ, మరియు ఎన్నికల హామీలను ప్రధానంగా దృష్టిపెట్టుకుని రూపొందించినట్టుగా తెలుస్తోంది.. ఈ బ్జడెట్‌లో అభివృద్ధి, సంక్షేమం, రైతు, మహిళల సంక్షేమం ప్రధానంగా ప్రాధాన్యం పొందనుంది. 'సూపర్ సిక్స్' హామీలలో ఇప్పటికే నాలుగు అమలు చేస్తున్నారు. వ్యయ ప్రాధాన్యత రంగాలకు భారీ నిధులు కేటాయించబోతుంది ప్రభుత్వం.. ఇక, రేపు మధ్యాహ్నం 12.50 కి వ్యవసాయ ప్రత్యేక పద్దును అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు.. శాసన మండలిలో వ్యవసాయ పద్దును మంత్రి నారాయణ ప్రవేశపెట్టబోతున్నారు..

## నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు

**- ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 4 గెలుపు**




**నిజమాబాద్,ఫిబ్రవరి13( వెలుతురు):**
తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటుతోంది. నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ - 8,బీఆర్ఎస్ - 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ - 8, బీఆర్ఎస్ - 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ - 10, బీఆర్ఎస్ - 1, ఇండిపెండెంట్ - 1 స్థానంలో గెలుపొందారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది.వార్డు 1: కాంగ్రెస్ - గోనె హన్మవ్వ,వార్డు 2: కాంగ్రెస్ - చిన్న మారుతి,వార్డు 3: కాంగ్రెస్ - కార్తీక ధర్పల్,వార్డు 4: బీఆర్ఎస్ - బొమ్మల అనితవార్డు 5: బీఆర్ఎస్ - శ్యామల,వార్డు 6: కాంగ్రెస్ - నౌషా నాయక్,వార్డు 7: కాంగ్రెస్ - ముజాహిద్,వార్డు 8: కాంగ్రెస్ - షేక్ గులాం సందానీ,వార్డు 9: కాంగ్రెస్ - ధర్పల్ గంగాధర్,వార్డు 10: కాంగ్రెస్ - మఠం మానస,వార్డు 11: కాంగ్రెస్ - భాగ్యలక్ష్మి,వార్డు 12: కాంగ్రెస్ - సీమ షెట్కర్ గెలుపొందారు.

# విజయదుందిబి మోగించిన కాంగ్రెస్ పార్టీ

### ప్రజా పాలన విజయానికి ఇది సంకేతం కాదా?

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 13.**
తెలంగాణ పుర పోరులో రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పోరేషన్లకు నిర్వహించిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడం ప్రజా పాలనకు సంకేతం కాదా అని ప్రశ్నించారు బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఓటింగ్ సరళిని గమనిస్తే 80% పైగా స్థానాలు తమ పార్టీ ఆదిత్యం సాధించడం ఈ విజయం మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఒక గిఫ్ట్ అని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఓటర్లు మరొకసారి పట్టం కట్టారని, ఇదే ఉత్సాహం ఊపుతో మార్చి నెలలో జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా కాంగ్రెసు పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దీనికంతటికీ ప్రజలు ఒక కారణమైతే క్రమశిక్షణ పట్టుదల గల కార్యకర్తలు ఆత్మాహుతి దళంగా పనిచేశారని వారందరికీ ముకుళిత హస్తాలతో అభినందనలు తెలియజేస్తున్నానని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలలో కనిపిస్తున్న వేగం, పరిపాలనలో పారదర్శకత, ప్రజలలో పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థ, మొదలైన వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఓటర్లలో సానుకూల భావనను కలిగించాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేసిన అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మలేదని ఎన్నికల్లో కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులకు అభ్యర్థులకు ఈ సందర్భంగా తన ధన్యవాదాలు తెలిపారు.

### స్పష్టమైన ఆధిపత్యంతో ముందుకు కాంగ్రెస్

స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకు వెళ్లడం ప్రజలకు తమ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలే కారణమని ఎవరు ఎన్ని "కారు" కూతలు కూసిన విజ్ఞులైన తెలంగాణ ప్రజలు "హస్తాన్ని" అక్కున చేర్చుకున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు నాలుగు ఏళ్ల సమయం ఉండడంతో ఈ ఎన్నికల్లో విపక్ష పార్టీలు గెలిచినా అభివృద్ధి చేయలేవని అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని పట్టణ, గ్రామీణ, ఓటర్లు నమ్మినట్లు ట్రెండ్స్ గుర్తు చేస్తున్నాయని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు, ఇక భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

# రేవంత్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు
# మున్సిపల్ ఫలితాలు స్పష్టమైన తీర్పు- రేఖ బోయలపల్లి




**హైదరాబాద్, వెలుతురు ప్రతినిధి ఫిబ్రవరి 13:**
తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమఅభివృద్ధి పాలనకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మద్దతని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ఈ విజయం కేవలం రాజకీయ ఫలితం కాదని, ప్రజా విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. "రేవంత్ మార్క్ సర్కార్ ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చింది. అందుకే ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు తెలిపారు," అని ఆమె వ్యాఖ్యానించారు.

### ఫైన్ రైస్ ఆహార భద్రతకు బలం

రేషన్ దుకాణాల ద్వారా ఫైన్ రైస్ పంపిణీ చేయడం ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహార భద్రత కల్పించామని ఆమె తెలిపారు. ఇది సాధారణ పథకం కాదని, గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.

### 42% బీసీ రిజర్వేషన్ సామాజిక న్యాయానికి అడుగు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రేఖ తెలిపారు. "ఇది బీసీ వర్గాల రాజకీయ, విద్యా, ఉపాధి అవకాశాలను విస్తరించే చారిత్రాత్మక నిర్ణయం," అని పేర్కొన్నారు.

### మహిళలు, రైతులకు ప్రాధాన్యం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు వంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతు భరోసా, సాగు మద్దతు చర్యలు రైతులకు ఆదరణ కల్పించాయని వివరించారు.

### ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు

ఆరోగ్యశ్రీ విస్తరణ ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహహీనులకు నివాస హక్కు కల్పించామని తెలిపారు.

### పట్టణాభివృద్ధి, విద్య రంగానికి ఊతం

ఎలక్ట్రిక్ బస్సులు, మున్సిపల్ మౌలిక వసతుల అభివృద్ధి, గురుకులాల విస్తరణ, సమగ్ర పాఠశాల భవనాల నిర్మాణం ద్వారా ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు రేఖ కృతజ్ఞతలు తెలిపారు. "అభివృద్ధి గెలిచింది, విశ్వాసం గెలిచింది, కాంగ్రెస్ గెలిచింది," అని ఆమె స్పష్టం చేశారు

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి13 వెలుతురు:**
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## ఇబ్రహింపట్నంలో ఎగిరిన గులాబీ జెండా

**- 24 వార్డుల్లో 13 స్థానాలను చేజిక్కుంచుకున్న పార్టీ**

**రంగారెడ్డి,ఫిబ్రవరి13( వెలుతురు):**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌంటింగ్ పూర్తయింది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను కైవసం చేసుకోవడంతో ఇక్కడ బిఆర్ఎస్ పాగా వేసింది. మొత్తం 24 వార్డుల్లో బీఆర్ఎస్ 13 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను సొంతం చేసుకోగా.. బీజేపీ అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు : బీజేపీ - ముత్యాల శ్యామల,2వ వార్డు: కాంగ్రెస్ - నీళ్ల భాను బాబు,3వ వార్డు: స్వంతంత్ర అభ్యర్థి - దాసరి మురళీకృష్ణ (90 మెజారిటీ) 4వ వార్డు: బీఆర్ఎస్ - కొంద్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు: బీఆర్ఎస్ - జెర్కొని మమత రాజు,6వ వార్డు: కాంగ్రెస్ - మహమ్మద్ అమీనా బేగం,7వ వార్డు: బీఆర్ఎస్ - సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు: కాంగ్రెస్ - వర్త్య రాందాస్,9వ వార్డు: కాంగ్రెస్ - దారు రాఘవేంద్రరావు,10వ వార్డు: కాంగ్రెస్ - విజయం దొంతర మోని భార్గవి,11వ వార్డు: బీఆర్ఎస్ - కొంద్రు శ్రీలత,12వ వార్డు: బీఆర్ఎస్ - కొండిగారి త్రిలోక్ కుమార్ 13వ వార్డు: కాంగ్రెస్ - ఇందూరి శ్రీనివాస్,14వ వార్డు: కాంగ్రెస్ - ఎదుల్లా విజయలక్ష్మి,15వ వార్డు: బీఆర్ఎస్- క్యామ శంకర్ (100 ఓట్ల మెజారిటీ),16వ వార్డు: బీఆర్ఎస్ - అల్వాల జ్యోతి వెంకటరెడ్డి (343 మెజారిటీ ),17వ వార్డు: బీఆర్ఎస్ - మదుపు లక్ష్మమ్మ,18వ వార్డు: బీజేపీ - సిద్ధం భానుప్రియ 19వ వార్డు: బీఆర్ఎస్ - ఆకుల యాదగిరి,20వ వార్డు: బీఆర్ఎస్ - మంద జయ,21వ వార్డు: బీఆర్ఎస్ - చిలుక బుగ్గ రాములు,22వ వార్డు: కాంగ్రెస్ - కప్పరి స్రవంతి,23వ వార్డు: బీఆర్ఎస్ - నీలం శ్వేతా 24వ వార్డు: బీఆర్ఎస్ - గూడూరు గిరీశ్ గెలుపొందారు.

# శివరాత్రి 15 ఆదివారమే

## - తేల్చి చెప్పిన పండితులు



**శ్రీశైలం, ఫిబ్రవరి13( వెలుతురు):**
పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

# బుచ్చయ్య తాతా అంటూ లోకేశ్ పలకరింపు


## - సీనియర్ ఎమ్మెల్యేతో లోకేశ్ ఆప్యాయ సంభాషణ



**అమరావతి, ఫిబ్రవరి13( వెలుతురు):**
ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు శుక్రవారం లాబీల్లో ఆసక్తికర సంఘటన కనిపించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. క్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు. ఈలోపు వెనుక నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. ' రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ్' అంటూ చమత్కరించారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ముఖాల్లో నవ్వులు విరబూశాయి. ఈ క్రమంలో లాబీల్లో కాసేపు సందడి వాతావరణం నెలకొంది.

# ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వివాదం

## - సెల్ఫీ వీడియో ద్వారా హర్షవీణ వాదనలు



**అమరావతి, ఫిబ్రవరి13( వెలుతురు):**
జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన వివాదంపై బాధితురాలు హర్షవీణ మరోసారి వీడియోను విడుదల చేశారు. హర్షవీణ ఒక సెల్ఫీ వీడియో ద్వారా తన వాదనలను వివరించారు. జనసేన కమిటీ ముందు హాజరుకావాలన్న ఎలాంటి సమాచారం తనకు ఇవ్వలేదని. కమిటీ సభ్యుడు శివశంకర్‌ను ఫోన్‌లో సంప్రదించారని, అలాగే తన వాదనలను, ఆధారాలను పెన్ డ్రైవ్‌లో పంపిన విషయాన్ని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3న జనసేన నేత శివశంకర్ వాట్సాప్ మెసేజ్‌ను బయటపెట్టారు హర్షవీణ.. కమిటీ సభ్యులలో ఎవ్వరూ ఆమెను సంప్రదించలేదని వెల్లడించారు. కమిటీ పిలిస్తే హాజరుకావడానికి సిద్ధంగా ఉన్నందున 'కమిటీ ముందు హాజరుకావాలని ఎవరు చెప్పారో స్పష్టంగా వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు.. అలాగే, పవన్ కల్యాణ్‌కు తన వాదనను అందించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు హర్షవీణ.. చివరగా, తప్పు చేసినవారిని తగిన శిక్ష తీసుకోవాలని హర్షవీణ డిమాండ్ చేశారు.

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం



**నల్లగొండ , ఫిబ్రవరి13( వెలుతురు):**
రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.

# కల్తీ మద్యంపై అసెంబ్లీ వాడీవేడీ చర్చ

## - సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఏరులా పారించిన వైసిపి

## - అసెంబ్లీలో మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం



**అమరావతి, ఫిబ్రవరి13( వెలుతురు):**
ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాల్లో కల్తీ మద్యంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. కల్తీ మద్యంపై ఏపీ అసెంబ్లీలో వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. కల్తీ మద్యానికి సంబంధించి 29 కేసులు నమోదు చేశామని తెలిపారు. కల్తీ మద్యం తరలింపునకు ఉపయోగించిన 34 వాహనాలను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి తీసుకొచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై 31,081 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసుల్లో రవాణాకు ఎన్‌డీపీఎల్ అక్రమ రవాణాకు ఉపయోగించిన 10,232 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కల్తీ మద్యం స్కాంపై 13 ల్యాబ్‌లలో సిట్ అధికారులు పరిశీలించిన తర్వాతే విచారణ చేస్తున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి తర్వాత రేట్లు పెంచారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం ధర పెంచారని.. చాలా మంది ఈ ధరలు చెల్లించలేక జంగారెడ్డిగూడెం లాంటి చోట కల్తీ మద్యం తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరాను నాడు అంతా ఒక మాఫియాలా చేశారని ఆరోపించారు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో వైసీపీ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కల్తీ లిక్కర్ సరఫరా జరగకుండా నవోదయం పేరుతో క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో దశలవారీ మద్యం నిషేధమని చెప్పి తుంగలో తొక్కిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కేసులో ముద్దాయిల్లో విజయసాయి రెడ్డి ఒకరిగా ఉన్నారని ప్రస్తావించారు. కింగ్ పిన్, ఆయన వెనుక ఉన్న కింగ్ ఎవరో ఈ కేసులో బయటకు రావాలని చెప్పారు. రూ.3,500 కోట్ల స్కాంలో 360 రోజులయినా బెయిల్ ఇవ్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు. కేసుపై సిట్ అధికారులు విచారణ చేస్తున్నారని.. ఈ స్కాంలో రూ.3500 కోట్లు కుంభకోణం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. మద్యం ధర పెంచితే తాగరనే సాకుతో నాణ్యమైన మద్యాన్ని మందుబాబుల నుంచి దూరం చేశారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని రూ.99లకే అందిస్తోందని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో తప్పు చేశారని.. నాటి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన విధానం మంచిది కాదని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

# అక్రమ సంబంధం కేసులో లంచం మేసిన పోలీసులు

## - ఎసిబి దాడిలో అడ్డంగా దొరికిపోయిన ఖాకీలు



**పార్వతీపురం, ఫిబ్రవరి13( వెలుతురు):**
రంపచోడవరం నియోజకవర్గం గంగవరం పోలీస్ స్టేషన్‌లో అవినీతి బండారం బహిర్గతమైంది. అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో ముద్దాయి నుంచి లంచం డిమాండ్ చేసి.. నగదు స్వీకరిస్తూ గంగవరం ఎస్సై బి.వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏసీబీ అధికారుల దాడులు పోలీసు వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవర డివిజన్లోని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన అనార్కలి అనే యువతితో దాసరి శివకుమార్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతని మొదటి భార్య గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేష్ ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కేసు విషయాన్ని సర్దుబాటు చేయాలంటే రూ.20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కేసును కఠినంగా నమోదు చేస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక నగదు అందేంతవరకు శివకుమార్ సెల్‌ఫోన్‌ను తన వద్దనే ఉంచుకున్నట్లు బాధితుడు తెలిపారు. డబ్బు డిమాండ్‌పై విసిగిపోయిన శివకుమార్.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ.. డీఎస్పీ డాక్టర్ కిషోర్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ట్రాప్ ఆపరేషన్‌కు రంగం సిద్ధం చేసింది. ఏసీబీ అధికారులు ముందుగా సాక్షుల సమక్షంలో నగదు నోట్లపై రసాయన పౌడర్ పూసి బాధితుడికి అందించారు. గంగవరం పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ముందుగా ఎ÷-లాన్ చేసిన విధంగా శివకుమార్ కానిస్టేబుల్ వీరబాబుకు రూ.15,000 నగదు అందజేశాడు. నగదు స్వీకరించిన వెంటనే అక్కడే గస్తీ కాస్తున్న ఏసీబీ అధికారులు దాడి చేసి కానిస్టేబుల్ వీరబాబును అదుపులోకి తీసుకున్నారు. రసాయన పరీక్షల్లో ఈయన చేతులకు పౌడర్ ఆనవాళ్లు బయటపడినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఎస్సై వెంకటేష్ సూచన మేరకు తాను డబ్బు తీసుకున్నట్లు కానిస్టేబుల్ వీరబాబు వెల్లడించినట్లు సమాచారం. అనంతరం ఎస్సై వెంకటేష్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. డబ్బు డిమాండ్ చేసిన ఆధారాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే లంచం వ్యవహారంలో చిక్కుకోవడం స్థానికంగా చర్చనీయాంశ మైంది. అక్రమ సంబంధం కేసును సర్దుబాటు పేరుతో డబ్బులు డిమాండ్ చేయడం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని ఒత్తిడి తేవడం వంటి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

# మేడారం కలెక్షన్లు 14 కోట్లే...



**వరంగల్, ఫిబ్రవరి13( వెలుతురు):**
మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయింది. వారం రోజుల పాటు మొత్తం 500 మంది సిబ్బంది 828 హుండీలను లెక్కించారు. అయితే ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం మాత్రం రాకపోవడం గమనార్హం. ఈసారి మేడారంలో దాదాపు 300 అదనపు హుండీలు ఏర్పాటు చేసి.. రూ.40 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు భావించగా.. అందులో సగం కూడా రాలేదని వెల్లడించారు. ఇక వచ్చిన ఆదాయంలో 33 శాతం మేడారం పూజారులకు అందించాల్సి ఉంటుంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా భావించే.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా పూర్తి అయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మేడారం చేరుకుని సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. బియ్యం పోసి, బంగారం (బెల్లం) సమర్పించి.. కోరికలు కోరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మహా జాతర పూర్తి కావడంతో.. మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను అధికారులు లెక్కించారు. హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి అన్ని హుండీలను తరలించిన అధికారులు లెక్కింపు పూర్తి చేశారు. ఇక మేడారం హుండీల్లో వచ్చిన ఆదాయంలో 33 శాతం అక్కడ పూజలు అందించిన పూజారులకు ఇవ్వాల్సి ఉంటుంది. మిగిలిన ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి చేరనుంది.ఈనెల 5వ తేదీన ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగి బుధవారం ముగిసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవాదాయ శాఖ సిబ్బంది, వాలంటీర్లు కలిసి మొత్తం 500 మంది ఈ హుండీల్లోని సొమ్మును లెక్కించారు. మొత్తం 828 హుండీలను లెక్కించిన అధికారులు.. రూ.13,25,83,269 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. హుండీల లెక్కింపును పటిష్ఠ బందోబస్తు, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కించారు. మేడారం హుండీల్లో పలు దేశాలకు చెందిన కరెన్సీ, రద్దు చేసిన నోట్లు, బంగారం, వెండి, గిల్టు నగలు కూడా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు.2 ఏళ్ల క్రితం 2024 మహా జాతరలో ఏర్పాటు చేసిన హుండీల్లో రూ.13,25,22,511 ఆదాయం వచ్చింది. ఈ ఏడాది కూడా దాదాపు అంతే మొత్తం రావడం విశేషం. 2024 జాతరలో మొత్తంగా 540 హుండీలను ఏర్పాటు చేయగా.. ఈసారి భారీగా పెంచారు. ఈసారి అదనంగా 288 హుండీలు జోడించిన అధికారులు ఏకంగా 828 హుండీలను మేడారంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ గతంలో వచ్చినంతే ఆదాయం ఇప్పుడు రావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే మేడారం జాతరకు ఈసారి హుండీ ఆదాయం తగ్గినట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు.. ఈ హుండీ లెక్కింపులో భాగంగా వచ్చిన బియ్యాన్ని తూకం వేసి.. టెండర్ల ద్వారా విక్రయించనున్నారు.సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద 588 హుండీలు ఏర్పాటు చేయగా.. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు సమీపంలో మరో 152 హుండీలను అధికారులు ఉంచారు. వడి బియ్యం కోసం.. తిరుగు వారం కోసం మరికొన్ని సహా మొత్తంగా 828 హుండీలను ఈసారి మేడారం జాతరలో ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లలో మేడారం హుండీ ఆదాయాన్ని పరిశీలిస్తే క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2018 మహా జాతరలో మేడారం హుండీ ఆదాయం రూ.8.14 కోట్లు రాగా.. 2020లో అది రూ.9.87 కోట్లకు పెరిగింది.ఆ తర్వాత 2022లో రూ.12.45 కోట్లు మేడారం హుండీ ఆదాయం రాగా.. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం లభించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈసారి మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా చేపట్టి.. అక్కడ భారీగా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో భారీగా భక్తులు కూడా పోటెత్తారు. దీంతో హుండీ ఆదాయం కూడా గత జాతర కంటే 3 రెట్లు పెరుగుతుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. హుండీలు కూడా అధికంగా ఏర్పాటు చేయడంతో సుమారు రూ.40 కోట్ల వరకు మేడారం హుండీల ద్వారా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ లెక్కింపు పూర్తి అయ్యేసరికి 2024 జాతర కంటే స్వల్పంగానే ఎక్కువ రావడం గమనార్హం. అయితే అధికారుల అంచనాల్లో సగం కూడా రాకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# కమ్యూనిస్టులకు కాంగ్రెస్ కు ఎక్కడ చెడింది,...

**ఖమ్మం ఫిబ్రవరి13( వెలుతురు):**
తెలంగాణ పాలిటిక్స్‌లో ఊహించని ట్విస్టులు తెరమీదకు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో పొత్తు, తెలంగాణ జన సమితి మద్దతులతో..కాంగ్రెస్ లబ్ధి పొందగలిగింది. అధికారంలోకి రావడంతో ఆ రెండు పార్టీల బంధాన్ని అలాగే కంటిన్యూ చేయాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. ముందస్తుగా ఆ పార్టీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం హామీలను అమలు చేయాలనుకుంది.సీపీఐకి ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయించింది. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ కూడా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నామినేట్ చేసింది. ఇక నామినేటెడ్ పదవుల విషయంలో కూడా..పదవులు ఇచ్చి బంధాలను కంటిన్యూ చేసుకోవాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ బంధం నిన్న మొన్నటి వరకు అంతా బాగానే ఉన్నా..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూట్లు పడ్డాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే పోటీ చేశారు.సీపీఐ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నియోజకవర్గం కొత్తగూడెం. కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే మాత్రమే కాదు.. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూడా. అలాంటి వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కొత్తగూడెంలోనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సీపీఐకి పొత్తు కుదరలేదు. దీంతో రాష్ట్రంలోని మిగతా చోట్ల కూడా కాంగ్రెస్తో పొత్తుకు బీటలు వారిందనే టాక్వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల సైరన్ మోగిన మొదట్లో.. రెండు పార్టీలు కలిసే పని చేయాలని భావించాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా సీపీఐతో కలిసే పనిచేస్తాయంటూ పలుసార్లు స్టేట్మెంట్లు ఇచ్చారు. కానీ కొత్తగూడెం పొత్తు విషయంలో రెండు పార్టీలు పంతం పట్టాయి.కొత్తగూడెంలో తమ ఎమ్మెల్యే ఉండటంతో మున్సిపల్ టికెట్లలో తమకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ ఇక్కడ కాంగ్రెస్ ససేమిరా అంటూ మొండికేసింది. మెజారిటీ సీట్లు తమకే కావాలని కాంగ్రెస్ పట్టుపట్టింది. దీంతో ఆఖరి వరకు వేచి చూసిన సీపీఐ..ఒంటరి పోరుకు మొగ్గు చూపింది. దీంతో కొత్తగూడెం ఎఫెక్ట్..రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలపై కూడా పడింది. చాలా మున్సిపాలిటీల్లో సీపీఐ, కాంగ్రెస్ ఎవరికి వారే పోటీ చేశారు. కొన్ని చోట్ల సీపీఐ నేతలు బీఆర్ఎస్ తోనూ జట్టు కట్టారు.కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య గ్యాప్ రావడానికి ఓ కీలక మంత్రే కారణమని..రెండు పార్టీల్లో చర్చ జరుగుతోంది. కొత్తగూడెం విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి నుంచి కూడా స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కొత్తగూడెం నుంచే పోటీ చేయాలని ఆయన భావించారు. కానీ పొత్తు కుదరడంతో..కొత్తగూడెం సీటును సీపీఐకి ఇచ్చి..తాను పాలేరుకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా కొత్తగూడెం నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో పొంగులేటి ఉన్నారట.కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐని కాదని..ఒంటరి పోరాటానికి మొగ్గు చూపేలా స్కెచ్ వేశారట. ఇప్పుడు సీపీఐ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి తీరుపై గుర్రుగా ఉందట. పొంగులేటి తీరు వల్లే రెండు పార్టీల మధ్య పొత్తుకు బీటలు వారాయని రగిలిపోతున్నారట. కాంగ్రెస్, సీపీఐ మధ్య భవిష్యత్‌తో అయినా పొత్తు ఉంటుందా.? ఇప్పుడు వచ్చిన గ్యాప్ కంటిన్యూ అవుతుందా అనేది ఎన్నికల ఫలితాలను బట్టే తేలే అవకాశం ఉంది.

https://epaper.velthuru.com

# వెలుతురు

## cinema

# రణవీర్ సింగ్ ను చంపేస్తామంటూ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

### డైరెక్టర్ రోహిత్ శెట్టికి కూడా వార్నింగ్

### వారి వద్ద పనిచేస్తున్న వారిని హత్య చేస్తామని హెచ్చరిక

### వాట్సాప్ లో ఆడియో మెసేజ్ పంపిన దుండగుడు



**ముంబై వెలుతురు ఫిబ్రవరి 13:**

బాలీవుడ్ లో ప్రముఖ నటుడు రణ్ వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్ వీర్ ను, అతడి వద్ద పనిచేస్తున్న వారినీ చంపేస్తానని దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇదే తరహా బెదిరింపులు చేశాడు. ఈ మేరకు వాట్సాప్ లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ మెసేజ్ తో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే వారితో పాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు.

**మెసేజ్ లో ఏముందంటే..**

"రణ్ వీర్ సింగ్.. నీ భవిష్యత్తులో ఏడు తరాలు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లైంట్ చేసినట్టున్నావు.. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు.. వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టార్గెట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైముంది. హత్యలు మొదలయ్యే లోపే మేలుకో" అంటూ దుండగుడు బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని హెచ్చరించాడు.

# జైలర్ 2 సినిమా డేట్ ఫిక్సయ్యేనా ?

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) ఫిబ్రవరి 13 :**

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ జైలర్ 2. బ్లాక్ బస్టర్ జైలర్ సినిమాకు ఈ సినిమా సీక్వెల్ గా వస్తోంది. దర్శకుడు నెల్సన్ కుమార్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. సీక్వెల్ కావడంతో జైలర్ 2పై ఆడియన్స్ లో ఒక రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. అందుకే, ఈ సినిమా విడుదల కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. అయితే, ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలనీ చూస్తున్నారు మేకర్స్. ఆగస్టు 21 తరువాత వరుసగా సెలవులు కూడా ఉండటంతో ఆ డేట్ మిస్ చేసుకోకూడదని అనుకుంటున్నారట. ఈ సినిమాకు అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీలో ఫస్ట్ పార్టులో నటించిన వారంతా కనిపించనున్నారు. రజినీ కాంత్ భార్యగా రమ్యకృష్ణ కీలక రోల్ ప్లే చేశారు. ఇక మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్, సునీల్, మిర్నా మేనన్, వినాయకన్ కీలక పాత్రలు పోషించారు.




# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ




విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా? అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

# ఓటీటీలో కాదు..నేరుగా థియేటర్లకే

### మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల

నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెళిష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది. మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷-లాన్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనడంతో ఈ ట్విస్ట్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చిందని చెప్పాలి.




# ఓటీటీలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది. ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జీ5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.




# తమ్ముడి హల్దీ వేడుకను మిస్ అయ్యా

### ఇన్‌స్టాలో అల్లు అర్జున్ పోస్ట్



అల్లు అర్జున్ తమ్ముడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. గత కొద్దిరోజులుగా అల్లు వారి ఇంట్లో పెళ్లి సందడి మొదలవ్వగా, తాజాగా జరిగిన శిరీష్ హల్దీ వేడుక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన తమ్ముడి జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టానికి అన్న అల్లు అర్జున్ హాజరుకాలేకపోయాడు. ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ పనుల్లో దేశం వెలుపల బిజీగా ఉండటం వల్లే బన్నీ ఈ వేడుకకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమ్ముడి హల్దీ ఫోటోను పోస్ట్ చేస్తూ.. 'ఐ మిస్డ్ బీయింగ్ హియర్' అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికాను వివాహం చేసుకుంటున్న నేపథ్యంలో, ఈ జంటకు బన్నీ తన ప్రేమపూర్వక ఆశీస్సులు అందజేశారు. బన్నీ లేకపోయినా ఆయన భార్య స్నేహ రెడ్డి, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. హల్దీ వేడుకను మిస్ అయినప్పటికీ, త్వరలో జరగబోయే గ్రాండ్ వెడ్డింగ్‌కు మాత్రం అల్లు అర్జున్ తప్పకుండా హాజరవుతారని కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

### శివరామ్, అన్వీరదేవిగా వెల్లడించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటో వైరల్‌గా మారింది.



# గ్రేటర్ అప్పులు ఎవరు తీరుస్తారు...

**హైదరాబాద్, ఫిబ్రవరి13( వెలుతురు):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖచిత్రం మారిపోయింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్..మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా విభజించింది ప్రభుత్వం. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం..తర్వాత వార్డుల విభజన..కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఓ వైపు సికింద్రాబాద్ పేరే లేకుండా చేశారని లష్కర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జంట నగరాల్లో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న సికింద్రాబాద్ ప్రాంతాన్ని మల్కాజ్‌గిరిలో సగం..హైదరాబాద్ కార్పొరేషన్‌లో సగం కలిపేసి..సికింద్రాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు లేకుండా చేశారని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. తాము అధికారంలోకి వచ్చాక సికింద్రాబాద్‌ను జిల్లా చేస్తామంటూ ప్రకటించింది. ఇక జనగణన నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక..గ్రేటర్‌లో వార్డుల విభజన, కార్పొరేషన్ల ఏర్పాటు చేశారని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.పైగా కొత్త కార్పొరేషన్ల ఏర్పాటులో..కోర్ హైదరాబాద్ రీజియన్‌లో ఎంఐఎం బలం పెరిగేలా కుట్రకు తెరలేపారని కమలనాథులు మండిపడుతున్నారు. రాజకీయ అభ్యంతరాలు ఇలా ఉండగా..ప్రభుత్వం మాత్రం అడ్మినిస్ట్రేషన్ పరంగా తన పని తాను చేసుకుపోతోంది. మూడు కార్పొరేషన్లకు కలిపి ఒకే స్పెషల్ ఆఫీసర్‌ను వేసింది సర్కార్. పైగా కొత్తగా సర్కార్ తీసుకొచ్చిన కొన్ని మార్పులు కార్పొరేషన్ల అధికారాలనే కాదు..ఆర్థిక వనరులను కూడా తగ్గించి పూర్తిగా ప్రభుత్వంపైనే డిపెండ్ అయ్యే పరిస్థితిని తీసుకొస్తుందన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. పరిధిలో ఉన్న శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్ల నుంచి గతంలో బల్దియాకు భారీ ఆస్తి పన్ను, టౌన్ ప్లానింగ్ నిర్మాణ ఫీజులతో ఆదాయం వచ్చేది. ఇప్పుడా మూడు జోన్లను వేర్వేరు కార్పొరేషన్లలో కలిపేశారు. ఇక ప్రస్తుతం ఉన్న పరిధిలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో నిర్మాణానికి అవకాశం ఉండే భూములు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో విభజిత ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటుందనేది అంచనాలు వ్యక్తం




అవుతున్నాయి. ఇన్ కమ్ తగ్గి..మెయింటెనెన్స్ ఖర్చులు మాత్రం భారంగా మారే అవకాశం ఉందంటున్నారు పలువురు అధికారులుఇక మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి..నిర్మాణ అనుమతుల విషయంలో భారీ మార్పులు తీసుకొచ్చింది ప్రభుత్వం. 10 ఫ్లోర్ల వరకు మాత్రమే అనుమతులు అధికారం కార్పొరేషన్ అధికారులకు ఇచ్చింది. 10 ఫ్లోర్ల కంటే ఎక్కువ ఉండే అన్ని నిర్మాణాలకు ద్వారా పర్మిషన్లు ఇవ్వాలని డిసైడ్ చేసింది ప్రభుత్వం. గ్రేటర్ చుట్టూ జరగబోయే పెద్ద పెద్ద నిర్మాణాలకు సంబంధించిన ఫీజులు..నిర్మాణ అనుమతుల ఫీజులు మొత్తంఖజానాకు చేరే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికే రిజిస్ట్రేషన్ల సందర్భం కార్పొరేషన్లకు రావాల్సిన నొటేషన్ ఫీజు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. ఇలా మూడు కార్పొరేషన్లకు వచ్చే నిర్మాణ అనుమతుల ఫీజు భారీగా తగ్గిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. దాంతో ఆర్థిక వనరులు తగ్గనున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలో సూపర్ పవర్‌గా మారే అవకాశం కనిపిస్తుంది. ఇక హైడ్రాకు ఇప్పటికే ఫైర్ సేఫ్టీ, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీముల నిర్వహణ బాధ్యతలు అప్పగించింది సర్కార్.ఇలా కార్పొరేషన్ అధికారులు చేయాల్సిన పనులన్నీ హైడ్రాకు, వెళ్లిపోయాయన్న చర్చ ఉంది. ఇక మూడు కార్పొరేషన్లకు కలిపి జయష్ రంజన్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడంతో..కార్పొరేషన్లు ఏం పని చేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ కానుంది. ఇలా ఒకవైపు స్పెషల్ ఆఫీసర్.. ఇంకోవైపు.మరోవైపు హైడ్రా..మధ్యలో కార్పొరేషన్లు అన్నట్లు మారిపోనుంది పరిస్థితి2016 నుంచి 7వేల కోట్లకు పైగా అప్పులు చేసింది . ప్రస్తుతం 4860 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. వీటిని మూడు కార్పొరేషన్లకు ఎలా పంచుతారన్నది క్లారిటీ రాలేదు. ఒకవైపు ఆదాయం తగ్గిపోవడం, మరొక వైపు కార్పొరేషన్ పవర్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, హైడ్రా పట్టు సాధిస్తుండడంతో.. మూడు కార్పొరేషన్లు ఎలా ముందుకు వెళ్తాయనేది హాట్ టాపిక్ అయ్యింది. కేవలం నిర్వహణ పనులు మాత్రమే ఈ కార్పొరేషన్లు చేపట్టే అవకాశం ఉంది.ఇక కార్పొరేషన్ల ముందున్న అతి పెద్ద సమస్య ఉద్యోగుల కొరత. కోర్ నే సిబ్బంది, అధికారుల కొరత తీవ్రంగా ఉండేది. ఉన్నవారిలోనే మూడు కార్పొరేషన్లకు చాలామందిని బదిలీ చేశారు. దాంతో లో ఉన్న సిబ్బంది తగ్గిపోగా..మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలో కూడా సరైన సిబ్బంది లేరు. ఇలా ముందు చూపులేకుండా..వ్యవస్థలను సెట్‌రైట్ చేయకుండా..ఆగ మేఘాలపై మూడు కార్పొరేషన్లు చేయడంతో వివాదాలు, సమస్యలు తలెత్తాయన్న టాక్ వినిపిస్తోంది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం అయినప్పటి నుంచి శివారు ప్రాంతాలతో పాటు లో కూడా పాలన పడకేసిన పరిస్థితి. వార్డులు, జోన్లు, సర్కిల్స్ అవిభజన అధికారుల కేటాయింపునకే టైమ్ సరిపోయింది. ఇప్పటికీ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో క్లారిటీ రాక దరఖాస్తులు పెండింగ్ ఉండిపోతున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలోనూ..నొటేషన్ల విషయంలోనూ సాగదీత కంటిన్యూ అవుతోంది. దీంతో గ్రేటర్‌లో విలీనం, విభజన, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుతో లాభం కంటే నష్టమే ఎక్కువ ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఫైనల్‌గా సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

**- రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్**

**- మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి13( వెలుతురు):**
భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

## చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

**- వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి**



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి13( వెలుతురు):**
కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.

## 19 నుంచి శుభముహూర్త కాలం

**- ఏప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు**

**కాకినాడ,ఫిబ్రవరి13( వెలుతురు):**



ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళలాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహూర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళలాడనున్నాయి.

## ఏఐ వినియోగంపై కేంద్రం ఆంక్షలు

**బెంగళూరు, ఫిబ్రవరి13( వెలుతురు):**
కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన కంటెంట్‌కు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను ప్రచురించేటప్పుడు సోషల్ మీడియా వేదికలు తప్పనిసరిగా లేబుల్ (వాటర్ మార్క్) వేయాలని ఆదేశించింది. ఏఐ కంటెంట్‌ను అందరూ సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి మార్క్ చేసి కంటెంట్, మెటా డేటాను తొలగించడం లేదా దానిని కనిపించకుండా చేయడానికి అవకాశం ఉండరాదదని తెలిపింది. చట్టవిరుద్ధమైన, అభ్యంతకరమైన, మోసపూరిత కంటెంట్‌ను నిరోధించేందుకు ఆటోమేటెడ్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సోషల్ మీడియా వేదికలకు సూచించింది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాలు, శిక్షల గురించి యూజర్లకు అవగాహన కల్పించాలని పేర్కొంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకు ఒకసారి హెచ్చరికల సందేశాలు పంపించాలని




తేల్చిచెప్పింది.తమ వేదికల్లో ఏఐ క్రియేషన్ లేదా డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించేందుకు కూడా సోషల్ మీడియ ప్లాట్‌మ్‌లకు గడువు విధించింది. ప్రభుత్వం లేదా న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేసినప్పుడు వాటిని మూడు గంటల్లోపే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఏఐ క్రియేటెడ్ కంటెంట్ వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. ఏది అసలు? ఏది ఏఐ? అనేది గుర్తుపట్టలేనంతంగా ఉంటోంది. అందుకే ఏఐ కంటెంట్‌ను గుర్తించేలా వాటర్ మార్క్ పెట్టాలని సోషల్ మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశించింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గత నెలలో ఐటీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు,డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) చట్టం నియమాలు 2021 కు ప్రతిపాదించిన ముసాయిదా సవరణలు, ఆన్‌లైన్‌లో ఏఐ ఆధారిత డీప్‌ఫేక్‌లు వ్యాప్తిపై పెరుగుతున్న ఆందోళనల మధ్య తాజా ఆదేశాలు వెలువడ్డాయి. క్రియేషన్ లేదా సవరించిన కంటెంట్‌ను పోస్ట్ చేసేటప్పుడు యూజర్లు దానిని వెల్లడించడం తప్పనిసరని ముసాయిదా నియమాలు చెబుతున్నాయి. అటువంటి ప్రకటనలను ధ్రువీకరించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సాంకేతికతను వినియోగించాలని సూచిస్తున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఇప్పటికే వినియోగదారులకు నిర్దిష్ట కంటెంట్‌ను ఏఐను ఉపయోగించి రూపొందించిన లేదా సవరించిన దానిని లేబుల్ చేయడానికి అనుమతించే మార్గదర్శకాలను విడుదల చేసింది.




నమస్తే,

ఫిబ్రవరి 17న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహార దీక్షకు మద్దతు తెలపండి.

రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు పూనుకుంది. దీనికి మీరు హాజరై మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...
యం.వి.రమణ, రాష్ట్ర అధ్యక్షులు
బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com